



22ND ANNIVERSARY
2004-2026


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక


ఆదివారం 14-06-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 69 రూ॥ 6.00

•రామ రాజ్యం గురించి వింటున్నాం.



•యుగయుగాలుగా కొలుస్తున్నాం.



•కృషుడి పాలనా తెలుసుకున్నాం.



•ఇద్దరి పాలన మోడీలో చూస్తున్నాం.





# మోడీ గుడులు కరీంనగర్‌లో మొదలు!

•మోడీ గుడులు కట్టుకుందాం.. అందరం గుండెల నిండా ఆరాధిద్దాం.

•మోడీ బాటలో పయనిద్దాం.. తెలంగాణలో బీజేపీని గెలిపించుకుందాం.

•దేశమంతా తెలంగాణ వైపు చూసేలా చేద్దాం.

•పేదల దేవుడు మోడీని కొలుద్దాం... మోడీ పాలనే కోరుకుందాం.

•బీజేపీ కార్యకర్తల అభీష్టం నెరవేర్చుకుందాం.

•25 కోట్ల మంది పేద ప్రజల ఆకలి తీర్చుతున్న పాలకుడు మోడీ.

•రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూ ఆదుకుంటున్న పెద్ద రైతు మోడీ.




•కరీంనగర్ లో మోడీ తొలి గుడికి త్వరలో శ్రీకారం.




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## పేదల దేవుడు మోడీ..కట్టుకుందాం గుడి!

## బండి సంజయ్ ఇలాకాలో మోడీ తొలి గుడి

## కారణజన్ముడు మోడీ ..గుడి కట్టి చాటుకుందాం భక్తి

•విశ్వ గురువుగా ప్రపంచమంతా కీర్తిస్తోంది మోడీని.

•దేశంలో దర్మం కోసం, దేశం కోసం మోడీనే పాలకుడిగా చూసుకుందాం.

•2047 దాకా మోడీని ప్రధానిగా గెలిపించుకుందాం. •పాలకుడే కాదు పేదల దేవుడు మోడీ.



•భవిష్యత్తు తరాలకు తెలిసేలా మోడీ గుడులు కట్టుకుందాం. •దేశ ధర్మ చరిత్ర మోడీలో చూసుకుందాం.

హైదరాబాద్, నేటిధాత్రి:

ఒక నాయకుడిని దేశం ఇంతగా ఆదరించడం, ఆరాధించడం గతంలో ఎప్పుడూ లేదు. భవిష్యత్తులో వుంటుందన్న నమ్మకం లేదు. స్వతంత్ర భారతావనిలో ప్రదాని నరేంద్రమోడీని కొలిచినంతగా దేశ ప్రజలు ఏ పాలకుడిని కొలవలేదు. అంతటి ప్రాదాన్యత ఏ నాయకుడికి దక్కలేదు. అందుకు ప్రధాని మోడీ నాయకత్వమే కాదు, పాలనా దక్షత ఎంతో వుంది. పేద ప్రజలంటే ప్రదాని మోడీకి ప్రాణం. పేదల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న మేలు గతంలో ఏ పాలకుడు చేయలేదు. అందుకే దేశమంతా బిజేపి విస్తరించింది. బిజేపి పార్టీ ఏర్పాటు నుంచి ఎన్నో ఒడిదొకులు ఎదుర్కొన్న పార్టీ మోడీ నాయకత్వంలో ఒక వెలుగు వెలుగుతోంది. దేశ ప్రజలందరినీ ఒక్క తాటి మీదకు తెస్తోంది. అందుకే మోడీ అంటే జనం జేజేలు పలుకుతున్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా, కేంద్రంలోవచ్చినా, రాష్ట్రాలలో వచ్చిన బిజేపి వరుస విజయాలు చవి చూస్తోంది. ప్రత్యర్ధి పార్టీలకు దిక్కు దివానం లేకుండాపోతోంది. ప్రాంతీయ పార్టీలు చెల్లా చెదురైపోతున్నాయి. జాతీయ భావన, దేశ సమగ్రత అనేది కాపాడే ఏకైక నాయకుడు ప్రదాని మోడీ అని ప్రజల బలంగా నమ్ముతున్నారు. ఆయన పాలనను పదే పదే కోరుకుంటున్నారు. వరుసగా మూడుసార్లు బిజేపి కేంద్రంలోనే కాదు, అనేక రాష్ట్రాలలో వరుస విజయాలు చవిచూస్తోంది. ముఖ్యంగా గుజరాత్ రాష్టంలో ఏకంగా వరుసగా ఏడు సార్లు బిజేపి ఎదురులేని గెలుపులు తన ఖాతాలో వేసుకుంటోంది. అందుకు ఏకైక కారణం నరేంద్ర మోడీ. ఆ పేరే బిజేపిని దేశ వ్యాప్తం చేసింది. నరేంద్ర మోడీ పేరు దేశమంతా నమస్మరణ చేస్తోంది. అందుకే తెలంగాణ బిజేపి మాజీ అద్యక్షుడు, కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ పదే పదే నా మోడీ దేవుడన్నా..అంటూ కీర్తిస్తుంటారు. బండి సంజయ్ ప్రతిసారి ఈ విషయం చెప్పినప్పుడల్లా బిజేపి నాయకులు, ప్రజలు చప్పట్లు, ఈలలతో సభా ప్రాంగణాలు మారు మ్రోగిపోతుంటాయి.

అందుకే దేశంలో ప్రధానిమోడీ గుడులు వెలుస్తున్నాయి. రామరాజ్యంలో రామ పాలన ఎలా వుంటుందో చరిత్రను చూసి తెలుసుకుంటున్నాం. శ్రీకృష్ణుడి రాజ్యం గురించి తెలుసుకుంటున్నాం. కాని ప్రదాని మోడీ పాలనను ప్రత్యక్షంగా చూస్తున్నాం. అనుభవిస్తున్నాం. పేదల దేవుడుగా జనం కీర్తించడం కూడా చూస్తున్నాం. ప్రజా రంజక పాలన సాగించిన శ్రీరాముడు ఎంత పేరును సంపాదించుకున్నారు, ఇప్పుడు మోడీ కూడా అంతటి పేరును అందుకుంటున్నారు. జనం ఇప్పటికే మోడీని గుండెల్లో పెట్టుకుంటున్నారు. ఆయనను ఆరాదిస్తున్నారు. ఇప్పుడు ఏకంగా మోడీ గుడులు నిర్మాణం చేస్తున్నారు. అదే వరసలో తెలంగాణలో కూడా మోడీ గుడి నిర్మాణం కరీంనగర్‌లో మొదలు కానున్నది. మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో కరీంనగర్‌లో తొలి గుడి నిర్మాణం జరగనుంది. ఇక తెలంగాణలో మోడీకి అనేక గుడులు నిర్మాణం జరిగే అవకాశం కనిపిస్తోంది. దేశంలో ఇప్పటికే అనేక రాష్ట్రాలలో మోడీ గుడులు నిర్మాణం జరుపుకున్నాయి. తెలంగాణలో తొలి గుడికి శ్రీకారం జరగనుంది. దేశ ప్రజలే కాదు, ప్రపంచం మొత్తం ఇండియా వైపు చూడడానికి ప్రదాన కారణం ప్రదాని నరేంద్ర మోడీ. జనం బాహుళ్యంలో వున్న ఏకైక మాట ప్రదాని మోడీ కారణజన్ముడు. అందుకే ఆయన ఇంత కాలం పాటు ప్రజల ఆదరణ రాజకీయాలు చేస్తున్నారు. పైగా ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా, దేశం కోసం ధర్మం కోసమే అని మెజార్టీ ప్రజలు నమ్ముతున్నారు. మోడీ తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక దేశ ప్రజలు మొత్తం వుంటున్నారు. మోడీ ఏ నిర్ణయం తీసుకున్నా అది సామాన్యుల కోణంలోనే తీసుకుంటారని బలంగా ప్రజలు నమ్ముతున్నారు. అందుకే ఆయన నాయకత్వాన్నిమాత్రమే ప్రజలు కోరుకుంటున్నారు. ఆయన పేరు చెబితే చాలు రాష్ట్రాలలో కూడా పార్టీ గెలుస్తూ వస్తోంది. దేశంలో సుమారు 21 రాష్ట్రాలలో బిజేపి పాలన సాగుతోంది. హిందూ సమాజం మొత్తం బిజేపి వెనుకే వుంది.

అన్ని వర్గాల ప్రజలు మోడీ నాయకత్వాన్ని మాత్రమే కోరుకుంటున్నారు. ముస్లిం వర్గం కూడా మోడీని జైకొడుతుందటేనే ఆయన నాయకత్వం మీద ప్రజలకు ఎంత విశ్వాసం ఏర్పడిందో అర్ధం చేసుకోవచ్చు. బిజేపి విషయానికి వస్తే మోడీని ఆరాదిద్దాం. ఆయన నాయకత్వాన్ని కోరుకుందామనే అంటున్నారు. మోడీ బాటలో పయనిస్తున్నారు. తెలంగాణలో బిజేపి ఎంతో బలంగా వుంది. అందుకు కారణం బండిసంజయ్. గత ఎన్నికలకు ముందు వరకు తెలంగాణలో బిజేపి అదికారంలోకి వచ్చేంత దగ్గరగా ఎదిగింది. అందుకు కారణం ప్రధాని నాయకత్వంతోపాటు, బండి సంజయ్ అంకితభవం వల్ల తెలంగాణలో బిజేపి తిరుగులేని శక్తిగా ఎదిగింది. గతంలో ఐదు శాతం వున్న బిజేపి, గత పార్లీమెంటు ఎన్నికల్లో 35శాతం ఓట్లు సాదించిందటే ప్రదాన కారణం కేవలం ప్రదాని మోడీ. అందుకే తెలంగానలో బిజేపి నాయకులు పార్టీ గెలుపుకోసం మరింత కష్టపడుతున్నారు. మోడీ నాయకత్వం, పాలన 2047 వరకు కొనసాగాలని కోరుకుంటున్నారు. పేదల దేవుడుగా ప్రదానిమోడీని దేశ ప్రజలంతా కొలిచేందుకు అనేక కారణాలున్నాయి. దేశంలోని సుమారు 25కోట్ల కుటుంబాల ఆకలి తీర్చుతున్నారు. అర్ధాకలితో అలమటిస్తున్న పేదలకు మోడీ రేషన్ ద్వారా అందిస్తున్న బియ్యం, గోదుమల వల్ల 25 కోట్ల కుటుంబాలు ఆకలి బాధల నుంచి బైట పడ్డారు. కడుపు నిండా తింటున్నారు. ఆరోగ్యవంతమైన బారత నిర్మాణం జరుగుతోంది. 75ఏళ్ల స్వతంత్ర బారతావనిలో పేద రైతులకు మూడు దఫాలుగా 6 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తున్నారు. దాంతో దేశంలో 15 కోట్ల మంది రైతులు ఆర్ధికపరమైన ఇబ్బందులనుంచి బైటపడుతున్నారు. పెట్టుబడి సాయం అందుకుంటున్నారు. దేశంలో రైతులు పండిస్తున్న ఆహార దాన్యాలను సేకరిస్తూ, మళ్లీ పేదలకు ఉచితంగా అందిస్తున్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు వుండాలన్న లక్ష్యంతో ప్రదాని ఆవాస్ యోజన పేరుతో దేశంలో కొన్ని లక్షల ఇండ్లను నిర్మాణం చేశారు. ఇలా పేద వర్గాలను ఆదుకుంటున్న నాయకుడిగా ప్రజల చేత మోడీ కొనియాడబడుతున్నారు. ఓ వైపు మన దేశంలో నాయకుడి, మరో వైపు విశ్వగురువుగా మోడీ కీర్తి ప్రపంచం నలుదిశలా వ్యాపించింది. ప్రపంచంలోనే అంత్యంత ఆదరణ కలిగిన నాయకుడిగా కూడా గుర్తింపు పొందారు. అందుకే ప్రదానిని దేవుడిగా కొలుస్తున్నారు. దేశ వ్యాప్తంగా గుడులు నిర్మాణం చేస్తున్నారు. తెలంగాణలోనూ మోడీ గుడులకు శ్రీకారం చుడుతున్నారు. కరీంనగర్‌లో తొలి గుడి నిర్మాణం జరిగేందుకు సన్నహాలు జరుగుతున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక








ఆదివారం 14-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 69 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# దక్షిణాదికి అక్రమ వలసల సునామీ!!





- బెంగాల్, అస్సాంలలో తీసుకుంటున్న చర్యలే కారణం
- నిర్మాణ, వస్త్ర, హోటల్ రంగాల్లో చేరుతున్న బంగ్లాదేశీయులు
- తక్కువ కూలీకే వస్తుండటంతో చేర్చుకుంటున్న యజమానులు
- వీరి దెబ్బకు స్థానిక ఉపాధి కోల్పోతున్న స్థానిక కూలీలు
- అక్రమ వలస కూలీల ఫలదీకరణ రేటు అధికం
- ఫలితంగా ఏడాది రెండేళ్లలో రెట్టింపవుతున్న వీరి జనాభా
- బ్రీడింగ్ కేంద్రాలుగా మారుతున్న ఉపాధి నగరాలు
- కు.ని. అమలులో స్థానిక జనాభా తగ్గుదల
- ఇదే పరిస్థితి కొనసాగితే దక్షిణాదిలో జనాభా నిష్పత్తి తల్లక్రిందులు!!
- పట్టుబడేది పదులు వందల్లో, వలసలు వేలల్లో...

**హైదరాబాద్, నేటిధాత్రి:**
బెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై చేపట్టిన కఠిన చర్యల కారణంగా, వారు దక్షిణ భారత రాష్ట్రాలకు తరలి పోతున్నారనే నివేదికలు ఆందోళన కలిగిస్తు న్నాయి. దీనివల్ల డెమోగ్రాఫిక్ మార్పులు (జనాభా మార్పులు), భద్రతా సవాళ్లు ఎదురవుతున్నాయని నిపుణులు, కేంద్ర ఏజెన్సీలు హెచ్చరిస్తున్నాయి. అక్రమ వలసదారులు కేరళ, తెలంగాణ, తమిళనాడు కర్ణాటక వంటి దక్షిణ రాష్ట్రాలకు వలస వెళుతున్నారు. ఈ వలసదారులు ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక బెంగాలీ కాలనీలలో స్థిరపడుతూ, స్థానిక జనాభాను కలవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ జనాభా స్థిరంగా ఉండకుండా, ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి మారుతూ ఉండటం వల్ల వారిని గుర్తించడం కష్టంగా మారింది. తక్కువ వేతనానికి పనిచేయడానికి సిద్ధంగా ఉండటం వల్ల, నిర్మాణ మరియు ఇతర రంగాలలో స్థానిక కార్మికులకు ఉపాధి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో, దక్షిణ భారత రాష్ట్రాల్లో కూడా జనాభా నిష్పత్తిలో మార్పులు సంభవించే ప్రమాదం ఉందని నివేదికలు సూచిస్తున్నాయి.

## ఉపాధి కోల్పోతున్న స్థానిక కార్మికులు

బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల తరలింపు వల్ల దక్షిణ భారత రాష్ట్రాలలోని (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు) స్థానిక కార్మికులపై తీవ్ర ఆర్థిక ప్రభావం పడుతోంది. వలస కార్మికులు స్థానిక రేట్ల కంటే చాలా తక్కువ వేతనానికి పనిచేయడానికి సిద్ధపడతారు. తక్కువ ఖర్చుతో పనులు అవుతుండటంతో యజమానులు స్థానిక కార్మికుల కంటే వీరినే ఎంచుకుంటున్నారు. వీరు ఒకే చోట స్థిరంగా ఉండకుండా పనులు ఎక్కడ ఉంటే అక్కడకు తక్కువ ధరకే మారిపోతుంటారు. ఫలితంగా భవన నిర్మాణం , హోటళ్లు, గార్మెంట్స్, మరియు వ్యవసాయ రంగాలలో స్థానిక కార్మికులకు అవకాశాలు తగ్గుతున్నాయి. తక్కువ నైపుణ్యం అవసరమయ్యే పనులన్నీ వలస కార్మికుల చేతుల్లోకి వెళ్లడంతో స్థానిక పేద కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. పని దొరకని స్థానిక కార్మికులు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. అక్రమ వలస కార్మికులకు ఎలాంటి గుర్తింపు కార్డులు లేదా పత్రాలు ఉండవు. వీరు తక్కువ జీతాలకే పనిచేస్తూ, ఈఎస్ఐ , పీఎఫ్ వంటి కార్మిక సంక్షేమ పథకాల పరిధిలోకి రారు. ఇది ఒక రకమైన అసంఘటిత దోపిడీకి దారితీస్తోంది, దీనివల్ల మొత్తం కార్మిక రంగంలోనే వేతనాల ప్రమాణాలు పడిపోతున్నాయి.

## వలసలను అరికట్టేందుకు కఠిన చర్యలు

దక్షిణ భారత రాష్ట్రాలలో (తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ) బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల చొరబాటును మరియు వారి స్థిరనివాసాలను అరికట్టడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు విభాగాలు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ ఎ) ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు మరియు ప్రత్యేక ఆపరేషన్లు చేపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ నూతన డిపోర్టేషన్ పాలసీ ప్రకారం, ప్రతి జిల్లాలో అక్రమ వలసదారులను గుర్తించడానికి మరియు వారిని తిరిగి పంపడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేస్తున్నారు. తిరుపూర్, కోయంబత్తూర్, ఈరోడ్, చెన్నై వంటి పారిశ్రామిక ప్రాంతాలలో నిఘా పెంచడానికి తమిళనాడు ప్రభుత్వం ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను సిద్ధం చేసింది. ఇక్కడ గత కొన్ని ఏళ్లలో వందలాది మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. బెంగళూరు మరియు ఇతర నగరాల్లోని లేబర్ కాలనీలలో కర్ణాటక పోలీసులు విస్తఅతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. 'మనే మనేగె' పేరుతో మొబైల్ ఆధారిత బయోమెట్రిక్ ఐడెంటిఫికేషన్‌ద్వారా కాలనీలలో నివసించే ప్రతి ఒక్కరి గుర్తింపును తనిఖీ చేస్తున్నారు. చెత్త సేకరణ, నిర్మాణరంగంలో పనిచేసే వలసదారుల కాలనీలపై దాడులు చేసి, పత్రాలు లేని వారిని గుర్తిస్తున్నారు. అక్రమంగా షెడ్లు వేసి అద్దెకు ఇచ్చిన స్థానిక భూయజమానులపై, కేసులు కూడా నమోదు చేస్తున్నారు. బెంగళూరు సీసీబీ నిర్వహించిన ఆపరేషన్లలో వందలాది మంది బంగ్లాదేశీ యులను గుర్తించి డిటెన్షన్ కేంద్రాలకు తరలించారు. బంగ్లాదేశ్ చొరబాటు దారులు స్థానిక అడ్రస్‌లతో నకిలీ ఆధార్ కార్డ్‌లు, ఓటర్ ఐడీలు, రేషన్ కార్డ్‌లను పొందుతున్నట్లు గుర్తించారు. కేరళ ఏటీఎస్ విభాగం నకిలీ పత్రాలు తయారు చేసే అంతరాష్ట్ర ముఠాలను అరెస్ట్ చేస్తోంది. పశ్చిమ బెంగాల్ లేదా అస్సాం అడ్రస్‌లతో అక్షయ కేంద్రాల ద్వారా నకిలీ పత్రాలు సఅష్టిస్తున్న నెట్‌వర్క్‌లను కేరళ పోలీసులు ఛేదిస్తున్నారు. అక్రమంగా ఉంటున్నట్లు నిర్ధారణ అయిన విదేశీయులను, వారిని బంగ్లాదేశ్‌కు డిపోర్ట్ (తిరిగి పంపించే) చేసే ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉంచడానికి 10 అడుగుల ఎత్తయిన ముళ్లకంచె రక్షణతో కూడిన హోల్డింగ్ సెంటర్లను/క్యాంపులను రాష్ట్రాలు నిర్వహిస్తున్నాయి. అనుమానితుల జాతీయతను ధఅవీకరించడానికి జిల్లా మేజిస్ట్రేట్లకు 30 రోజుల సమ యం వుంటుంది. వస్త్రపరిశ్రమ, నిర్మాణ మరియు హోటల్స్ వంటి రంగాల యజమానులు కార్మికులను చేర్చుకునే ముందు వారి పూర్తి వివరాలు, కేవైసీ పత్రాలను పోలీసులకు సమర్పించడాన్ని తప్పనిసరి చేస్తున్నారు. పత్రాలు లేని వారిని చేర్చుకుంటే యజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

## ఆధార్ ప్రధాన సాధనం

బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు భారతదేశంలోకి చొరబడిన తర్వాత, స్థానిక గుర్తింపును పొందడానికి ఆధార్ కార్డ్‌ను ఒక ప్రధాన సాధనంగా వాడుకుంటున్నారు. అయితే, ప్రస్తుతం ఉన్న ఆధార్ వ్యవస్థలో మరియు దాని ధఅవీకరణ ప్రక్రియలో ఉన్న కొన్ని లూప్‌హోల్స్ (లోపాలు) కారణంగా అధికారులు వీరిని గుర్తించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం, ఆధార్ అనేది కేవలం ఒక వ్యక్తి యొక్క గుర్తింపు మరియు భారతదేశంలో నివాసం ఉంటున్నారనే దానికి రుజువు మాత్రమే, పౌరసత్వానికి కాదు. అప్లికేషన్ పెట్టడానికి ముందు ఒక వ్యక్తి 182 రోజులు భారతదేశంలో ఉంటే చాలు ఆధార్‌కు అర్హులవుతారు. అయితే, వారు చట్టబద్ధంగా దేశంలోకి వచ్చారా లేదా అనేది ఆధార్ సిస్టమ్ తనిఖీ చేయదు. ఆధార్ కార్డ్ పొందడానికి బంగ్లాదేశ్ వలసదారులు స్థానిక ఏజెంట్ల సహాయంతో నకిలీ బర్త్ సర్టిఫికేట్లు, స్కూల్ సర్టిఫికేట్లు లేదా గ్రామ పంచాయతీ పత్రాలను సఅష్టిస్తున్నారు. ఇటీవల ఢిల్లీ పోలీసుల దర్యాప్తులో తేలిందేంటంటే, ఏజెంట్లు కొన్ని నకిలీ ప్రభుత్వ వెబ్‌సైట్లను సఅష్టించి, వాటి ద్వారా కేవలం రూ.20నుండి రూ.30 ఖర్చుతో నకిలీ బర్త్ సర్టిఫికేట్లు, ఓటర్ ఐడీలను ముద్రిస్తున్నారు. వీటిని నిజమైనవిగా నమ్మి ఆధార్ కేంద్రాలు కొత్త ఆధార్‌లను జారీ చేస్తున్నాయి. ఆధార్ నమోదు ప్రక్రియను చాలా చోట్ల థర్డ్-పార్టీ ప్రైవేట్ ఏజెన్సీలకు అవుట్‌సోర్స్ చేయడం జరిగింది. అక్రమ వలసదారులు తాము నేపాల్ లేదా బంగ్లాదేశ్ వలస దారులమని నేరుగా చెప్పినప్పటికీ, కొందరు అవినీతి ఆపరేటర్లు రూ.500 నుండి రూ.2000 వరకు లంచాలు తీసుకుని బయోమెట్రిక్స్ నమోదు చేసి ఆధార్ ఐడీలను కేటాయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యూఐడీఏఐ సిస్టమ్ కేవలం ఒక వ్యక్తికి ఇదివరకే ఆధార్ ఉందో లేదో (బయోమెట్రిక్ ఆధారంగా) మాత్రమే తనిఖీ చేస్తుంది. సదరు వ్యక్తి మొదటిసారి ఆధార్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు, అతను సమర్పించిన పత్రా లు నకిలీవా లేదా అసలైనవా అని లోతుగా పరిశోధించే అంతర్గత నిఘా వ్యవస్థ క్షేత్రస్థాయిలో లోపిం చింది. నిందితులు ఆధార్ డేటాబేస్‌లో నమోదు కాకుండానే, ఫోటోషాప్ లేదా గ్రాఫిక్స్ ఉపయోగించి ఆధార్ లాంటి నకిలీ కార్డులను ప్రింట్ చేసుకుం టున్నారు. స్థానిక యజమానులు లేదా చిన్న కంపెనీలు కేవలం కార్డును కంటితో చూసి నమ్మి ఉద్యోగాలు ఇస్తున్నారు కానీ, దాని వెనుక ఉన్న క్యూఆర్ కోడ్‌ను యూఐడీఏఐ క్యూఆర్ స్కానర్ యాప్ ద్వారా స్కాన్ చేసి ఆఫ్‌లై న్ వెరిఫికేషన్ చేయడం లేదు. ఈ లోపాలను అధిగమించడానికి, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ ఏ) 2025-2026 లో దేశవ్యాప్త సమగ్ర విచారణకు ఆదేశించింది. అలాగే, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ ఎఫ్) మరియు పోలీసులు గుర్తించిన అక్రమ వలసదారుల బయోమె ట్రిక్స్‌ను ఒక "నెగటివ్ లిస్ట్" లో చేర్చి, వారు భవిష్యత్తులో మళ్లీ కొత్త పేరుతో ఆధార్ పొంద కుండా యూఐడీఏఐ బ్లాక్ చేస్తోంది.

## తెలంగాణలో తీసుకుంటున్న చర్యలు

తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ మరియు ఇంటెలిజెన్స్ విభాగాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముఖ్యంగా హైదరాబాద్ మరియు దాని చుట్టుపక్కల ఐటీ, నిర్మాణ రంగ ప్రాంతాలలో బంగ్లాదేశ్ అక్రమ వలసదారు ల చొరబాటును నిరోధించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నాయి. బంగ్లాదేశ్ వలసదారులు ఎక్కువగా నివసించే హఫీజ్‌పేట్, బోరబండ, బాలానగర్, జగద్గిరిగుట్ట, పాతబస్తీ ప్రాంతాలపై సైబరాబాద్, రాచకొండ, హైదరాబాద్ కమిషనరేట్ల టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నిర్మాణ స్థలాలు, స్క్రాప్ గోదాములు మరియు హోటళ్ళలో పోలీసులు తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, పత్రాలు లేని విదేశీయులను అదుపులోకి తీసుకుంటున్నారు. తెలంగాణ పోలీసులు ఇటీవల నకిలీ ఆధార్ కార్డ్‌లు, ఓటర్ ఐడీలు, మరియు పాస్‌పోర్ట్‌లను తయారు చేస్తున్న అంతరాష్ట్ర ముఠాలను అరెస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్ సరిహద్దుల ద్వారా నకిలీ బర్త్ సర్టిఫికేట్లతో తెలంగాణకు వచ్చి, ఇక్కడి మీసేవ కేంద్రాలను బురిడీ కొట్టించి ఆధార్ పొందుతున్న యంత్రాంగాన్ని పోలీసులు నిర్వీర్యం చేశారు. నకిలీ పత్రాలను అప్‌లోడ్‌చేసి ఆధార్ అప్‌డేట్ చేస్తున్న కొన్ని మీసేవ కేంద్రాల ఐడీలను బ్లాక్ చేసి, నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. పట్టుబడిన అక్రమ వలసదారులను నేరుగా జైలుకు పంపకుండా, చట్టపరమైన విచారణ పూర్తయ్యే వరకు ఉంచడానికి ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ నిబంధనల ప్రకారం చర్యలుతీసుకుంటున్నారు. వారి జాతీయత ఖరారైన వెంటనే కేంద్ర హోం శాఖ సహాయంతో విమానాలు లేదా సరిహద్దుల ద్వారా డిపోర్ట్ (వెనక్కి పంపడం) చేస్తున్నారు. అనుమానితుల వేలిముద్రలు, కంటిపాప (ఐరిస్) రికార్డులను సేకరించి కేంద్ర డేటాబేస్‌కు పంపుతున్నారు, తద్వారా వారు దేశంలో మరెక్కడా వేరే పేరుతో స్థిరపడకుండా నిరోధించవచ్చు. హైదరాబాద్‌లోని పెద్ద పెద్ద నిర్మాణ సంస్థలు మరియు కాంట్రాక్టర్లు ఉత్తర భారతదేశం నుండి తెచ్చుకునే వలస కార్మికుల పూర్తి వివరాలను, వారి అసలైన గుర్తింపు పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని తెలం గాణ పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. నకిలీ పత్రాలు ఉన్నవారికి ఇళ్లను లేదా రూమ్‌లను అద్దెకు ఇస్తే సదరు స్థానిక ఇంటి యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిర్మాణరంగంపై ప్రభావం

నకిలీ పత్రాలు ఉన్నవారికి ఇళ్లను లేదా రూమ్‌లను అద్దెకు ఇస్తే సదరు స్థానిక ఇంటి యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని నిర్మాణ ప్రాజెక్టులలో దాదాపు 70% కంటే ఎక్కువ మంది కార్మికులు ఉత్తర మరియు తూర్పు రాష్ట్రాల (బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా) నుంచే వస్తున్నారు. బెంగాలీ కాలనీలు మరియు లేబర్ క్యాంపులలో పోలీసులు అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండటంతో, సరైన పత్రాలు లేని బంగ్లాదేశీయులతో పాటు నిజమైన ఉత్తర భారత కార్మికులు కూడా భయపడి స్వగ్రామాలకు వెళ్లిపోతున్నారు. ఫలితంగా సెంటరింగ్, బార్ బెండింగ్ మరియు మేస్త్రీ పనులకు అకస్మాత్తుగా కార్మికుల కొరత ఏర్పడి ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయి. గతంలో కాంట్రాక్టర్లు కేవలం పనిని చూసి ఎవరినైనా చేర్చుకునేవారు. కానీ ప్రస్తుత నిబంధనల ప్రకారం చాలా కఠినమైన మార్గదర్శకాలు అమలవుతున్నాయి. సైబరాబాద్, రాచకొండ పోలీసులు ప్రతీ నిర్మాణ సంస్థ తమ కార్మికుల ఆధార్, ఓటర్ ఐడీ పత్రాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమర్పించడాన్ని తప్పనిసరి చేశారు. సరైన పత్రాలు లేని విదేశీయులను సైట్‌లో చేర్చుకుంటే సదరు బిల్డర్ లేదా సబ్-కాంట్రాక్టర్‌పై 'ఫారినర్స్ యాక్ట్' కింద క్రిమినల్ కేసులు పెడతామని పోలీసులు హెచ్చరించడంతో మేనేజ్‌మెంట్లు భయాందోళనలకు గురవుతున్నాయి. తక్కువ కూలికి వచ్చే అక్రమ వలస కార్మికులు అందుబాటులో లేకపోవడంతో, స్థానిక లేదా నమ్మకమైన కార్మికులను ఆకర్షించడానికి కాంట్రాక్టర్లు రోజువారీ కూలిని 20% నుండి 30% వరకు పెంచాల్సి వస్తోంది. లేబర్ ఖర్చు పెరగడం, ప్రాజెక్టులు పూర్తి కావడానికి పట్టే సమయం ఎక్కువ కావడంతో, ఆ అదనపు భారం చివరికి ఫ్లాట్లు కమర్షియల్ స్పేస్‌ల కొనుగోలుదారులపై పడే అవకాశం ఉంది. స్వల్పకాలికంగా ఈ తనిఖీల వల్ల రియల్ ఎస్టేట్ రంగానికి ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, దీర్ఘకాలికంగా ఇది పరిశ్రమకు మేలు చేస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీనివల్ల అసంఘటితంగా ఉన్న నిర్మాణ కార్మిక రంగం డిజిటలైజ్ అవుతుంది. నిజమైన భారతీయ వలస కార్మికులకు బ్యాంక్ ఖాతాలు, గుర్తింపు కార్డులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు (కార్మిక శాఖ భీమా వంటివి) నేరుగా అందడానికి ఇది ఒక మార్గంగా మారుతోంది.

## క్రెడాయ్ సంస్థల స్పందన

పోలీసులు, టాస్క్ ఫోర్స్ విభాగాలు లేబర్ క్యాంపులలో నిర్వహిస్తున్న విస్తఅత తనిఖీలపై క్రెడా య్ హైదరాబాద్ మరియు ఇతర నిర్మాణ సంస్థల అసోసియేషన్లు (తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్) సానుకూలంగా స్పంది స్తూనే, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ప్రాజెక్ట్ జాప్యాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దేశ భద్రత మరియు చట్టబద్ధమైన వలసల విషయంలో ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకరిస్తామని క్రెడాయ్ స్పష్టం చేసింది. క్రెడాయ్ తన సభ్య డెవలపర్లందరికీ అంతర్గత మార్గదర్శకాలను జారీ చేసింది. ఏ బిల్డర్ కూడా సరైన గుర్తింపు పత్రాలు లేని కార్మికులను చేర్చుకోవద్దని ఆదేశించింది. బిల్డర్లు నేరుగా కార్మికులను నియమించుకోకుండా థర్డ్-పార్టీ లేబర్ కాంట్రాక్టర్ల ద్వారానే పనులు చేయిస్తుంటారు. కాంట్రాక్టర్లు తీసుకువచ్చే ప్రతి కార్మికుడి ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ మరియు వారి స్వంత రాష్ట్ర పోలీస్ వెరిఫికేషన్ పత్రాలను తనిఖీ చేయవలసిన పూర్తి బాధ్యతను కాంట్రాక్టర్లదేనని క్రెడాయ్ స్పష్టం చేస్తోంది. పత్రాలు నకిలీవని తేలితే సదరు కాంట్రాక్టర్‌నే బాధ్యుడిని చేసేలా కొత్త ఒప్పందాలు చేసుకుంటున్నారు. పోలీసుల తనిఖీల భయంతో నిజమైన ఉత్తర భారత కార్మికులు కూడా పారిపోతుండటంతో ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదని బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . దీనివల్ల 'రేరా' గడువుల ప్రకారం కస్టమర్లకు ఇళ్లను అప్పగించడం ఆలస్యమయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. తనిఖీల పేరుతో నిజమైన భారతీయ వలస కార్మికులను (బీహార్, ఒడిశా, యూపీ వాసులను) ఇబ్బంది పెట్టవద్దని, కేవలం అనుమానితులపైనే చర్యలు తీసుకోవాలని అసోసియేషన్లు పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నాయి. ఇతర రాష్ట్రాల కార్మికులపై అతిగా ఆధారపడటాన్ని తగ్గించడానికి క్రెడాయ్ సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తోంది. తెలంగాణ ప్రభుత్వ సహాయంతో స్థానిక యువతకు, గల్ఫ్ దేశాల నుండి తిరిగి వచ్చిన కార్మికులకు అధునాతన నిర్మాణ పనులలో శిక్షణ ఇచ్చి, వారికి ఇక్కడే ఉపాధి కల్పించేలా క్రెడాయ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్స్ ను వేగవంతం చేస్తోంది.

## తమిళనాడు వస్త్రపరిశ్రమపై ప్రభావం

తమిళనాడు ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ మరియు ఇంటెలిజెన్స్ విభాగాలు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల చొరబాటును నిరోధించడానికి కఠినమైన నిఘా మరియు చట్టపరమైన చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా తిరుపూర్, కోయంబత్తూర్, ఈరోడ్ మరియు చెన్నై వంటి పారిశ్రామిక నగరాలలో ఈ చర్యలు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. టెక్స్‌టైల్ మిల్లులు, గార్మెంట్ ఫ్యాక్టరీలు మరియు పవర్‌లూమ్ యూనిట్లు ఎక్కువగా ఉండే పశ్చిమ తమిళనాడు జిల్లాలలో అక్రమ వలసదారులను గుర్తించడానికి ప్రత్యేక పోలీసు టాస్క్ ఫోర్స్ బఅందాలు ఏర్పాటయ్యాయి. వలస కార్మికులు నివసించే హాస్టళ్లు మరియు తాత్కాలిక షెడ్లపై పోలీసులు తరచూ ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ, పత్రాలు లేని విదేశీయులను అదుపులోకి తీసుకుంటున్నారు. పశ్చిమ బెంగాల్ లేదా అస్సాం అడ్రస్‌లతో నకిలీ ఆధార్ కార్డులు మరియు ఓటర్ ఐడీలను సఅష్టించి తమిళనాడుకు వస్తున్న ముఠాల లింకులను కనుగొనడానికి ఇంటెలిజెన్స్ విభాగాలు పనిచేస్తున్నాయి. తమిళనాడు పోలీసులకు చెందిన ప్రతిష్టాత్మక 'క్యూ బ్రాంచ్' అంతర్గత భద్రతా విభాగం విదేశీయుల అక్రమ కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతుంది. పట్టుబడిన అక్రమ వలసదారులను, వారి జాతీయత ధఅవీకరణ ప్రక్రియ మరియు డిపోర్టేషన్ (తిరిగి పంపించే ప్రక్రియ) పూర్తయ్యే వరకు ప్రత్యేక నిఘా ఉండే హోల్డింగ్ లేదా డిటెన్షన్ సెంటర్లలో ఉంచుతున్నారు.

తమిళనాడులోని ప్రధాన టెక్స్‌టైల్ హబ్‌లైన తిరుప్పూర్, కోయంబత్తూర్ లలో అక్రమ వలస దారులను గుర్తించడానికి జరుగుతున్న కఠినమైన తనిఖీలు, అరెస్టులు స్థానిక వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. భారతదేశపు కాటన్ నిట్‌వేర్ ఎగుమతుల్లో 90% కంటే ఎక్కువవాటా కలిగిన ఈ ప్రాంతంలో, వలస కార్మికుల గుర్తింపు ప్రక్రియ వల్ల పరిశ్రమ ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటున్న. పట్టుబడిన బంగ్లాదేశ్ వలసదారులు చాలామంది తాము పశ్చిమ బెంగాల్ లేదా అస్సాం వాసులమని నకిలీ ఆధార్ కార్డులతో ఇక్కడి మిల్లులలో చేరారు. పోలీసులు విస్తఅతంగా తనిఖీలు చేపడుతుండటంతో, చట్టబద్ధమైన పత్రాలు ఉన్న ఉత్తర భారత కార్మికులు (బీహార్, యూపీ, ఒడిశా వాసులు) కూడా భయంతో తమ సొంత రాష్ట్రాలకు తిరిగి వెళ్ళిపోతున్నా రు. దీనివల్ల తిరుప్పూర్ పరిశ్రమలలో దాదాపు 20% నుండి 40% వరకు కార్మికుల కొరత ఏర్పడింది. అక్రమ వలసదారులు చాలా తక్కువ వేతనాలకే ఎక్కువ గంటలు పనిచేసేవారు. ఇప్పుడు వారిని తొలగించడం, ఇతర వలస కార్మికులు వెళ్ళిపోవడంతో కంపెనీలు తప్పనిసరి పరిస్థి తుల్లో ఎక్కువ జీతాలు ఇచ్చి స్థానిక కార్మికులను లేదా ఇతర రాష్ట్రాల వారిని చేర్చుకోవాల్సి వ స్తోంది. కార్మికులను ఆకర్షించడానికి తిరుప్పూర్ ఎగుమతిదారుల సంఘం ఇప్పుడు ఉచిత వ సతి, మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు మరియు వేతనాల పెంపు వంటి చర్యలు చేపట్టాల్సి వస్తోంది. ఇది మిల్లుల యజమానులకు అదనపు ఆర్థిక భారంగా మారింది. తిరుప్పూర్ పరిశ్రమ ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటుంది (స్పిన్నింగ్, డైయింగ్, ప్రింటింగ్, స్టిచ్చింగ్ వేర్వేరుగా జరుగుతాయి). ఏదైనా ఒక విభాగంలో (ఉదాహరణకు ప్రింటింగ్ లేదా డైయింగ్) కార్మికులు దొరకక పనులు ఆగితే, మొత్తం ఎగుమతి గొలుసు దెబ్బతింటుంది. వాల్‌మార్ట్ , గ్యాప్ వంటి అంతర్జాతీయ బ్రాండ్లకు సరుకు సప్లై చేసే ఈ హబ్‌లో, కార్మిక కొరత కారణంగా సకాలంలో ఆర్డర్లు పూర్తి చేయలేక ఎగుమతిదారులు నష్టపోతున్నారు. నకిలీ పత్రాలు ఉన్నవారిని గుర్తిస్తే యజమానులపై కూడా కేసులు నమోదు చేసే అవకాశం ఉండటంతో, పరిశ్రమల యాజమాన్యాలు భ యాందోళనల మధ్య తీవ్రమైన బ్యాక్‌గ్రౌండ్ వెరిఫికేషన్ చేస్తున్నాయి. ఇటీవల తిరుప్పూర్ ప్రత్యేక కోర్టు సరైన పత్రాలు లేకుండా పల్లాడమ్ టెక్స్‌టైల్ కంపెనీలో పనిచేస్తున్న 25 మంది బంగ్లాదేశ్ కార్మికులకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ సంఘటన తర్వాత పరిశ్రమలు కొత్త కార్మికులను చేర్చుకోవడానికి తీవ్రంగా వెనుకాడుతున్నాయి. దీనివల్ల స్వల్పకాలంలో వస్త్ర పరిశ్రమ ఉత్పత్తి పడిపోయినప్పటికీ, దీర్ఘకాలంలో పరిశ్రమ చట్టబద్ధంగా మారడానికి మరియు స్థానిక కార్మికులకు సరైన వేతనాలు లభించడానికి ఈ చర్యలు దోహదపడతాయని నిపుణులు భావిస్తున్నారు.

## కర్ణాటకలో

కర్ణాటకలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న విదేశీయులు, బంగ్లాదేశ్ అక్రమ వలసదారులపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ నిఘాను తీవ్రం చేశాయి. కర్ణాటక హోం మంత్రి డాక్టర్ జి. పరమేశ్వర వెల్లడించిన అధికారిక నివేది కల ప్రకారం, గత మూడేళ్లలో డిపోర్టేషన్ (దేశం నుండి బహిష్క రించడం) ప్రక్రియ వేగవంతమైంది. గతంలో చొరబాటుదారులను సరిహద్దుల వరకు రోడ్డు లేదా రైలు మార్గాల ద్వారా తీసుకెళ్లేవారు. అయితే ఇప్పుడు ప్రక్రియను వేగవంతం చేయడానికి, కర్ణాటక ప్రభుత్వం అక్రమ వలసదారులను నేరుగా విమానాల ద్వారా వెనక్కి పంపుతోంది. గతంలో నేరాలకు పాల్పడిన విదేశీయులను కోర్టు విచారణ ముగిసేవరకు దేశంలోనే ఉంచేవారు. కానీ నూతన విధానం ప్రకారం, పట్టుబడిన వెంటనే చట్టపరమైన ఫార్మాలిటీస్ పూర్తి చేసి వేగంగా డిపోర్ట్ చేస్తున్నారు. బహిష్కృతులపై నమోదైన కేసులలో 50% కంటే ఎక్కువ కేసులు డ్రగ్స్ (ఎన్‌డీపీఎస్ చట్టం), నకిలీ పత్రాల తయారీకి సంబంధించినవే ఉన్నాయి. బెంగళూరు దాని చు ట్టుపక్కల ప్రాంతాలలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లలో కేవలం కొన్ని నెలల్లోనే 215 మందికి పైగా బంగ్లాదేశీయులను గుర్తించి ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ ఆర్ ఆర్ ఓ) కి అప్పగించారు. మరికొంతమంది అనుమానితుల పత్రాల పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోంది.

## కేరళలో...

కేరళలో పెద్ద సంఖ్యలో బెంగాలీ మాట్లాడే కార్మికులు ఉండటంతో, వారిని ఆసరాగా చేసుకుని బంగ్లాదేశీయులు నకిలీ పత్రాలతో ఇక్కడ స్థిరపడకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టోంది. కేరళ పోలీస్ మరియు యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) ఉమ్మడిగా లేబర్ కాలనీలపైఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఎర్నాకులం (కొచ్చి) రూరల్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ క్లీన్' లో భాగంగా, నార్త్ పరవూర్ మరియు ఆలువా ప్రాంతాలలోని ఒకే ఒక వసతి గఅ హం నుండి ఒకేసారి 27 మంది బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అదుపులోకి తీసుకు న్నారు. వీరంతా తాము పశ్చిమ బెంగాల్ వాసులమని నకిలీ ఆధార్ కార్డులతో ఇక్కడ పనిచేస్తు న్నారు. కేరళ ప్రభుత్వం అతిథి పోర్టల్ దాని మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలోకి వచ్చే ప్రతి వలస కార్మికుడు, వారిని తీసుకువచ్చే కాంట్రాక్టర్లు లేదా నియమించుకునే యజమానులు ఇందులో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. కార్మికుల అసలైన ఆధార్ మరియు ఫోటోలను ధ్రువీకరించిన తర్వాతే వారికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. ఇది లేని వారి కి పనులు ఇవ్వవద్దని యజమానులకు స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే రైళ్లు ఎక్కువగా ఆగే త్రివేంద్రం, ఎర్నాకులం, మరియు కోజికోడ్ వంటి ప్రధాన రైల్వే స్టేషన్లలో కార్మిక శాఖ, పోలీసులు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్ మరియు అస్సాం సరి హద్దు ఏజెంట్ల ద్వారా కేరళలో నకిలీ ఆధార్ కార్డులు సఅష్టిస్తున్న అంతరాష్ట్ర ముఠాల లింకులను కేరళ సైబర్ క్రైమ్ పోలీసులు ఛేదిస్తున్నారు. అక్రమ వలసదారులుగా నిర్ధారణ అయిన విదేశీయులను ఉంచడానికి కేరళ ప్రభుత్వం ప్రత్యేక హోల్డింగ్/డిటెన్షన్ సెంటర్లను (క్యాంపులను) ఏ ర్పాటు చేసింది. కోర్టు మరియు ఫారినర్స్ ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం (ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ) ద్వారా డిపోర్టేషన్ (బహిష్కరణ) ఆర్డర్ వచ్చే వరకు చొరబాటుదారులను ఇక్కడే పటిష్ట నిఘా మధ్య ఉంచుతారు.

వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ అక్రమ వలసల సంఖ్య తగ్గడంలేదు. సునామీ లాంటి జనప్రవాహాన్ని అందునా దశాబ్దాల తరబడీ వలసలు కొనసాగుతున్న నేపథ్యంలో పరిస్థితి సంక్లిషంగా మారింది. సాంస్కృతికంగా ఉత్తరాదికంటే, దక్షిణాది ప్రజలు ఎంతో ముందుంటారు. వీరిలో సామాజిక చైతన్యం ఎక్కువ. మతఛాందసత్వం తక్కువ. ఫలితంగా అక్రమ వలసలు వచ్చిన వారిలో మతమౌఢ్యం, అవిద్య, నేరప్రవృత్తి ఎక్కువ కనుక, రాబోయే కాలంలో దక్షిణాదికూడా క్రమంగా నేటి అస్సాం, బెంగాల్ మాదిరిగా మారే ప్రమాదఘంటికలు మోగు తున్నాయి.



# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 14-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 69 రూ॥ 6.00



22nd ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “21 మైలు రాళ్లు ” దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **“22 వ వసంతం”** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## “నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034





# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

ఆదివారం 14-06-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 69 రూ॥ 6.00



# నగరమంతా హై అలర్ట్..

## అధికార యంత్రాంగం అప్రమత్తం

### హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం



- నగరవ్యాప్తంగా కుండపోత వర్షం
- జలమయమైన ప్రధాన రహదారులు
- హైదరాబాద్‌కు సీఎం హై అలర్ట్ ప్రకటన
- అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- ట్రాఫిక్, విద్యుత్, మున్సిపల్ శాఖలకు ప్రత్యేక ఆదేశాలు
- లోతట్టు ప్రాంతాల్లో అత్యవసర బృందాల మోహరింపు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, యూసుఫ్‌గూడ, సనత్‌నగర్, ఫిలింనగర్, పంజాగుట్ట, ఎర్రగడ్డ, బోరబండ, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాచుపల్లి, హైదర్‌నగర్, ప్రగతినగర్, మూసాపేట్ తదితర ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. శంషాబాద్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్ ప్రాంతాల్లోనూ భారీ వర్షంతో ప్రధాన రహదారులు నీటమునిగాయి.

### చెరువులను తలపించిన రహదారులు

భారీ వర్షానికి శంషాబాద్ ప్రధాన రహదారులు పూర్తిగా జలమయమై చెరువులను తలపించాయి. రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల ట్రాఫిక్ స్తంభించగా, లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

### సీఎం రేవంత్ రెడ్డి హై అలర్ట్

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

### క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ

వాతావరణ శాఖ హెచ్చరికలను ఆధారంగా చేసుకుని ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు కాలనీలు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు.

### అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

పోలీస్, ట్రాఫిక్ పోలీస్, జీహెచ్ఎంసీ, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ బోర్డు సహా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయాలు, విద్యుత్ ప్రమాదాలు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

# "ఫస్ట్ హాఫ్ ఫెయిల్... కాంగ్రెస్ పాలన డిజాస్టర్!"

- "రాహుల్ బంధు తెచ్చి రైతుబంధు బలహీనం చేశారు": కేటీఆర్
- అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: కేటీఆర్
- మళ్లీ కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు అవసరం
- కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రైతులను మోసం చేస్తోందని ఆరోపణ
- కరెంటు, ఎరువులు, కొనుగోళ్లలో సంక్షోభమన్న కేటీఆర్
- "119 స్థానాల్లో కేసీఆరే అభ్యర్థి" వ్యాఖ్య
- కార్యకర్తలే బీఆర్ఎస్ అసలైన బలం



సిరిసిల్ల, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పూర్తిగా విఫలమైందని, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వేములవాడ, సిరిసిల్లలో జరిగిన డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు.

### "రైతుబంధు కాదు... రాహుల్ బంధు"

రైతుబంధును బలహీనపరిచి 'రాహుల్ బంధు'గా మార్చారని, ఎరువుల కోసం రైతులు మళ్లీ క్యూల్లో నిలబడే పరిస్థితి వచ్చిందన్నారు. కరెంటు కోతలు, పంట కొనుగోలు సమస్యలతో కాంగ్రెస్ పాత కష్టాలను తిరిగి తెచ్చిందని మండిపడ్డారు.

### "119 స్థానాల్లో కేసీఆరే అభ్యర్థి"

తెలంగాణ అభివృద్ధికి కేసీఆర్ చేసిన సేవలు మరువలేనివని, మళ్లీ కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. అధికారం లేకపోయినా ప్రజల ఆదరణ బీఆర్ఎస్‌కు తగ్గలేదన్నారు.

# ఆలయాలకు రూ.70 కోట్లు..

# 335 మందికి ఉద్యోగాలు



ఆధ్యాత్మిక అభివృద్ధి - కార్మిక సంక్షేమంలో తెలంగాణ ప్రభుత్వం దూకుడు

- మంచిర్యాలలో భట్టి విక్రమార్క కీలక కార్యక్రమాలు
- దేవాలయాల అభివృద్ధి, కార్మిక సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి భారీ నిధులు కేటాయిస్తూనే, మరోవైపు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలో గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు, సింగరేణి సంస్థలో ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు అందజేశారు.

### గూడెం ఆలయానికి రూ.70 కోట్ల అభివృద్ధి పనులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆలయాన్ని రూ.70 కోట్లతో ఆధునిక హంగులతో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి ఇప్పటికే రూ.2,216 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు మరో రూ.802 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

### సింగరేణిలో 335 మందికి ఉద్యోగాలు

మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగరేణి కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు నియామక పత్రాలు అందజేశారు. సింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి స్పష్టం చేశారు.

### రైతు సంక్షేమం, యువతకు ఉపాధే లక్ష్యం

ఆలయాల అభివృద్ధితో పాటు రైతుల కోసం రూ.74 కోట్లతో గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపడుతున్నామని, దీంతో సాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఉద్యోగాలు పొందిన యువత సింగరేణి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

# ఆర్మీకి కొత్త సారథి

- తదుపరి ఆర్మీ చీఫ్‌గా జనరల్ ధీరజ్ సేథ్
- జూన్ 30న బాధ్యతల స్వీకరణ.. 2028 వరకు పదవీకాలం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
భారత సైన్యం లో అత్యున్నత పదవి అయిన ఆర్మీ చీఫ్ గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియమితులయ్యారు. ప్రస్తుత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో 2026 జూన్ 30 నుంచి ధీరజ్ సేథ్ భారత సైన్యాధిపతిగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారికంగా ప్రకటించింది. రాష్ట్రపతి ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆయన పదవీకాలం ఆగస్టు 31 2028 వరకు కొనసాగనుంది.
ప్రస్తుతం ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న ధీరజ్ సేథ్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సైనిక సేవా అనుభవం ఉంది. ఖడక్‌వాస్లాలోని జాతీయ రక్షణ అకాడమీ పూర్వ విద్యార్థి అయిన ఆయన 1986లో ఆర్మర్డ్ కార్ప్స్ అధికారిగా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక కమాండ్, స్టాఫ్, వ్యూహాత్మక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. సైనిక విద్యలోనూ ఆయనకు విశేష అనుభవం ఉంది. ఫ్రాన్స్‌లోని పారిస్ మిలిటరీ కాలేజీలో డిఫెన్స్ సర్వీసెస్ కమాండ్ అండ్ జనరల్ స్టాఫ్ కోర్సు పూర్తిచేశారు.
అదేవిధంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న నావల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కూల్‌లో ఇంటర్నేషనల్ డిఫెన్స్ అక్విజిషన్ మేనేజ్‌మెంట్ కోర్సులో శిక్షణ పొందారు. ధీరజ్ సేథ్ ఎడారి ప్రాంతాల్లో సాయుధ రెజిమెంట్‌కు, అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో సాయుధ బ్రిగేడ్‌కు నాయకత్వం వహించారు. జమ్మూ-కాశ్మీర్‌లో తిరుగుబాటు నిరోధక దళానికి కమాండర్‌గా సేవలందించారు. అనంతరం సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు నాయకత్వం వహించి ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా కీలక జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# వీబీజీ రాంజీ స్కీంకు తెలంగాణ నిరసన

## కేంద్రానికి లేఖ.. కూలీల ప్రయోజనాలే ప్రధానం: సీతక్క

హైదరాబాద్, నేటిధాత్రి:
కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి అమలు చేయనున్న వీబీజీ రాంజీ స్కీంపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో వ్యతిరేక తీర్మానం చేసిన ప్రభుత్వం, తమ అభ్యంతరాలను తెలియజేస్తూ కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించింది.
మంత్రి సీతక్క అధికారులతో నిర్వహించిన సమీక్షలో కొత్త విధానంలోని పలు నిబంధనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం ఇవ్వాలన్న నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు.



### కూలీల ప్రయోజనాలే ప్రధానం

కొత్త విధానం అమలు తప్పనిసరి అయితే ఉపాధి కూలీలకు ఎలాంటి నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇస్తుందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

# ఓటు చోరీ తర్వాత.. సీటు చోరీ!"

- బీజేపీ కుట్రలకు మీనాక్షి బలి: మహేశ్ కుమార్ గౌడ్
- కేసు లేకున్నా నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ ఆగ్రహం


హైదరాబాద్, నేటిధాత్రి:
రాజ్యసభలో బలం పెంచుకోవడానికే బీజేపీ కుట్రపూరితంగా వ్యవహరించిందని, ఎలాంటి కేసు లేకున్నా మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు.
మీనాక్షిపై కేసు లేదని, కేవలం నోటీసు మాత్రమే ఉందని పేర్కొన్న ఆయన, ప్రజాస్వామ్య విలువలను బీజేపీ తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. ప్రధానమంత్రి కార్యాలయం జోక్యంతో వ్యవహారం తప్పుదోవ పట్టించబడిందని ఆరోపించారు.




### "ప్రజాస్వామ్యమా.. నియంతృత్వమా?"

మీనాక్షి నటరాజన్ గాంధేయవాది, నిజాయితీకి ప్రతీక అని పేర్కొన్న మహేశ్ కుమార్ గౌడ్, ఆమెను రాజకీయంగా బలి చేశారని విమర్శించారు. "ఓటు చోరీ చేసిన వారు ఇప్పుడు సీటు చోరీ చేశారు" అంటూ బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# నారాయణఖేడ్‌లో అక్రమ వెంచర్లపై 'ఉక్కుపాదం'









- ప్రజావాణి'లో వెల్లువెత్తిన ఫిర్యాదులు..
- రంగంలోకి పోలీస్, రెవెన్యూ యంత్రాంగం
- రహదారుల పక్కన అక్రమ బోర్డులు, ఫ్లెక్సీల తొలగింపు
- ప్రజలను అప్రమత్తం చేస్తూ 'హెచ్చరిక బోర్డులు'
- భూములు కొనే ముందు రికార్డులు సరిచూసుకోవాలని అధికారుల సూచన

సంగారెడ్డి/నారాయణఖేడ్ , నేటిధాత్రి :
రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరిట సాగుతున్న అక్రమ దందాలపై నారాయణఖేడ్ నియోజకవర్గంలో పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ఉమ్మడిగా శంఖారావం పూరించాయి. ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలను బేఖాతరు చేస్తూ వెలుస్తున్న అనధికారిక లేఅవుట్లపై అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. అమాయక కొనుగోలుదారులను, ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వచ్చే పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రధాన రహదారుల పక్కన ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు, బోర్డులను శనివారం రెవెన్యూ, పోలీస్ సిబ్బంది స్వయంగా రంగంలోకి దిగి తొలగించారు.
?ముఖ్యంగా మనూరు మండలంలోని దావూరుతో పాటు వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఫార్మ్ ల్యాండ్ బోర్డులను అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పూర్తిగా తొలగించారు. అక్రమంగా వెలుస్తున్న ఇలాంటి ఫార్మ్ ల్యాండ్ వెంఛర్ల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

### ప్రజావాణి'లో వెల్లువెత్తిన ఫిర్యాదులు..

గత కొంతకాలంగా నియోజకవర్గంలో వెలుస్తున్న అక్రమ ఫార్మ్ ల్యాండ్ వెంఛర్ల వల్ల తాము మోసపోతున్నామంటూ బాధితుల నుంచి కలెక్టరేట్, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పచ్చని వ్యవసాయ భూములను ముక్కలు చేస్తూ, అమాయకులకు ఆశచూపి నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్నారంటూ బాధితులు మొరపెట్టుకున్నారు. ప్రజావాణి ద్వారా అందిన ఈ ఫిర్యాదులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించారు. ఈ క్రమంలోనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, అక్రమంగా వెలుస్తున్న ఇలాంటి ఫార్మ్ ల్యాండ్ వెంఛర్ల నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు ఉపక్రమించారు.

### అనుమతులు లేవు.. ఆర్భాటాలు మాత్రం మెండు!

నారాయణఖేడ్, నాగలిగిద్ద, కంగ్టి , సిర్గాపూర్, ప్రాంతాలలో ఎలాంటి డీటీసీపీ లేదా రెరా అనుమతులు లేకుండానే వందలాది ఎకరాల్లో అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రోడ్ల పక్కన పెద్ద పెద్ద రియల్ ఎస్టేట్ వెంఛర్ల బోర్డులు పెట్టి భూములను విక్రయిస్తున్న ముఠాల ఆటకట్టించేందుకు రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. అనుమతులు లేని వెంఛర్లను గుర్తించి, వాటి బోర్డులను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ వ్యాపారులకు గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

### పోలీస్ శాఖ అప్రమత్తత.. 'హెచ్చరిక బోర్డులు'

రియల్ ఎస్టేట్ మోసాల బారిన పడి ప్రజలు తమ కష్టార్జితాన్ని నష్టపోకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ ప్రత్యేకంగా స్పందించింది. కంగ్టి ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు అక్రమ వెంఛర్ల, ప్రధాన కూడళ్ల వద్ద "హెచ్చరిక బోర్డులను" ఏర్పాటు చేశారు. అదేవిధంగా, నాగల్‌గిద్ద సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మీడియా ముఖంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. తక్కువ ధరలకే భూములు ఇస్తామంటూ నమ్మించే మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని, అక్రమ లేఅవుట్లు చేసే వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.






### భూములు కొనేటప్పుడు ఇవి గమనించండి: అధికారుల సూచనలు

రెవెన్యూ రికార్డుల పరిశీలన: ఏదైనా స్థలం లేదా ప్లాట్ కొనే ముందు ఆ భూమి యొక్క వివరాలను, రికార్డులను ఒకటి కంటే ఎక్కువసార్లు స్థానిక రెవెన్యూ అధికారులు లేదా పంచాయతీ అధికారుల ద్వారా ఖచ్చితంగా ధృవీకరించుకోవాలి. అధికారిక అనుమతులు: నారాయణఖేడ్ మున్సిపాలిటీ లేదా సంబంధిత అథారిటీల లీగల్ అనుమతులు ఉన్నాయో లేదో స్పష్టంగా చూసుకోవాలి. టైటిల్స్ పరిశీలన: ల్యాండ్ టైటిల్స్ క్లియర్‌గా ఉన్నాయా? లేదా? అనే విషయాలు లీగల్‌గా సరిచూసుకున్న తర్వాతే రియల్ ఎస్టేట్ వ్యాపారులతో ఒప్పందాలు చేసుకోవాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.
అక్రమార్కుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అనుమానం వస్తే వెంటనే స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో సంప్రదించాలని నారాయణఖేడ్ పోలీస్, రెవెన్యూ యంత్రాంగం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# టీఎంసీలో తిరుగుబాటు మంటలు

- మమతకు షాక్.. రెబల్స్ గ్రూపులో సీనియర్ ఎంపీ
- 19 మంది ఎంపీలతో ప్రత్యేక వర్గం ఏర్పాటుకు కసరత్తు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తృణమూల్ కాంగ్రెస్‌లో అంతర్గత సంక్షోభం మరింత ముదిరింది. పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ తిరుగుబాటు ఎంపీల వర్గంలో చేరడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. 19 మంది ఎంపీలతో ప్రత్యేక గ్రూపుగా గుర్తింపు కోరేందుకు లోక్‌సభ స్పీకర్‌ను కలవనున్నట్లు రెబల్ వర్గం ప్రకటించింది.

# పాఠశాలలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.....**



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల,అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్,ప్రహరీ గోడ, మూత్రశాలలు ఇతర పూర్తి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్,మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని,విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన బీర్ల ఐలయ్య మరియు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**యాదాద్రి, నేటిధాత్రి:** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు మరియు అధికారులతో పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించిన భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. అనంతరం, ఆలేరు ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కచ్చా కాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారంగా, రూ. లి2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నిర్మాణ పనులను శ్రీ బీర్ల ఐలయ్య గారు మరియు తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి శోభారాణి తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వలు, మురుగు పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ఆలేరు పట్టణంలోని మౌలిక



వసతులు మరింత మెరుగుపడనున్నాయి. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలేరు పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతి చర్యను చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని తెలియజేయడం జరిగింది.

# ఫ్రీ బస్సే మా చావులకు కారణం..

**భార్య, కొడుకు గొంతునులిమేసి సూసైడ్ చేసుకున్న వ్యాపారి!....**



**జహీరాబాద్, నేటిదాత్రి:** కర్ణాటక రాష్ట్రంలో ఓ హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన ఓ పథకం ఆ కుటుంబాన్నే చిదిమేసింది. చిన్న వ్యాపారం చేసుకునే ఆ కుటుంబం చిన్నాభిన్నమైంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ వస్త్ర వ్యాపారి తన భార్య, కుమారుడిని హత్య చేసి ఆ పై తానూ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ వ్యాపారి సూసైడ్ నోట్ చదివిన వారి కళ్లు చెమ్మగిల్లేలా చేశాడు. పోలీసుల వివరాల మేరకు.. మండ్య ప్రాంతానికి చెందిన ప్రభాకర్ (65) అనే వస్త్ర వ్యాపారి గత కొన్ని రోజులుగా తీవ్ర డిప్రెషన్‌లో ఉన్నాడు. మానసిక ఒత్తిడి ఎక్కువ కావడంతో మంగళవారం తెల్లవారుజామున తన భార్య జ్యోతి (55)ని చున్నీతో గొంతు నులిమేసి చంపాడు. ఆమెను రక్షించేందుకు వచ్చిన కుమారుడు సంతోష్ (30)ను కూడా గొంతు నులిమే హత్య చేశాడు. ఆ పై నెహ్రూ నగర్‌లోని తన షాప్‌నకు వెళ్లి ఉరేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన జరిగిన సమయంలో సంతోష్ భార్య గాథ నిద్రలో ఉన్నట్లు చెబుతున్నారు. సంతోష్‌కు ఓ నెలన్నర కిందటే వివాహం అయినట్లు తెలుస్తోంది. ఆమె యథావిధిగా ఉదయం నిద్రలేచి టిఫిన్ రెడీ చేసి, ఆమె అత్తను నిద్ర లేపేందుకు గదిలోకి వెళ్లగా.. అక్కడ జ్యోతి, సంతోష్ మృతదేహాలు చూసి కంగారు పడింది. వెంటనే ఇరుగుపొరుగు వారికి, బంధువులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగంలోకి దిగారు.

**శక్తి ఉచిత బస్సు ప్రయాణమే కారణం?** ప్రభాకర్ ఆత్మహత్య చేసుకునే ముందు రాసుకున్న ఓ సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో తన కుటుంబ మరణానికి ఆర్థిక ఇబ్బందులే కారణమని రాశాడు. అదేవిధంగా కర్ణాటక ప్రభుత్వ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం కూడా ఒక కారణమని పేర్కొన్నాడు. ఈ ఫ్రీ బస్సులు వచ్చిన తర్వాత మహిళలు స్థానికంగా ఉండే చోట కాకుండా నగరాలకు వెళ్లి బట్టలు కొనుగోలు చేస్తున్నారని, దాంతో తమలాంటి చిన్న వ్యాపారులు దివాళా తీస్తున్నారంటూ సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. ఒకవైపు వ్యాపారాలు మందగించడం, మరోవైపు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపులు ఎక్కువయ్యాయని.. ఆ అప్పులు తీర్చకపోతే ఫైనాన్స్ వాళ్లు ఇంటి వద్దకు వచ్చి కుటుంబాన్ని వేధిస్తున్నారని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. కుటుంబ గౌరవం, పరువు పోతుతందనే కారణంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆత్మహత్య లేఖలో పేర్కొన్నాడు. ఈ ఘటనపై మండ్య జిల్లా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించిన పోలీసులు.. ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపుల కోణంలోనూ విచారణ చేపడుతున్నారు.

# సంఘటితంగా ఉద్యమిద్దాం....!



**జహీరాబాద్, నేటిధాత్రి:** బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ "డి ఆర్ పి" జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడం పై అఖిల పక్ష నేతల ఆగ్రహం ఇట్టి విషయం పై పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ, ఏం.ఐ.ఏం. సీపీఐ సిపిఎం, ఎంజేపీ,టి.ఆర్.వి,అఖిలపక్ష నాయకులు, ఉద్యోగ సంఘాలు, మేధావులు,వ్యాపార సంఘాలు,కుల సంఘాలు,విద్యార్థి సంఘాలు నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి మాజీ టీజీఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మున్సిపల్ చైర్మన్ యూనుస్, ఎంఐఎం, అధ్యక్షులు అత్తర్ అహ్మద్ వివిధ పార్టీ నాయకులు ,ముఖ్యులు మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ "డి ఆర్ పి" జహీరాబాద్ నుండి వికారాబాద్ మార్చడం తీవ్రంగా ఖండిస్తున్నాం అని, తిరిగి జహీరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ ను వెంటనే మంజూరు చేసే వరకు ఉద్యమిస్తాం అని భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తాం అని తెలిపారు అనంతరం సెంట్రల్ రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్వినీ వైష్ణవ్ గారికి సంతకాలు సేకరించిన లేఖను జహీరాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ కి అందజేశారు,

# రాబోయే ఐదు రోజులు జిల్లాలో భారీ వర్షాలు



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.....జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....**

**సూర్యాపేట, నేటిధాత్రి:** రాబోయే ఐదు రోజుల పాటు సూర్యాపేట జిల్లాలో వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడవచ్చని పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు వస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని వీలైతే పక్కా భవనాలలో ఆశ్రయం పొందాలని తెలిపారు. వర్షం పడే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# అధికారుల చేతుల్లో.. ఆర్టీఐ బందీ..!



**స.హ. చట్టానికి అధికారుల తూట్లు..?!. సమాచార హక్కు చట్టానికి తూట్లు.....వెంచర్ల వివరాలు అడిగితే మౌనం....పట్టని జిల్లా అధికారులఆదేశాలు....ప్రశ్నిస్తే సమాధానం కాదు... సాకులే...!**




**జహీరాబాద్, నేటిధాత్రి:** పేదల అస్త్రంగా ఉన్న సమాచారం హక్కు చట్టం అధికారుల చేతిల్లో బందీగా మారింది. వివరాలు అడిగితే సాకులు చెబుతున్నారు. ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. సమాచారం హక్కు చట్టం నిర్వీర్యమైపోతోందని, అధికారులుపట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా భూముల వివరాలు, వెంచర్ల వివరాలు అడిగితే సంబంధిత అధికారులు వెనకడుగు వేస్తున్నారు. ఝరాసంగం: సమాచార హక్కు చట్టం 2005 కింద కోరిన సమాచారాన్ని అందించడంలో సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల అధికారుల నిర్లక్ష్యం వెలుగుచూస్తోంది. చట్టంలోని సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, గడువు ముగిసినా స్పందన




లేకపోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బర్దిపూర్, కుప్పానగర్, జీర్లపల్లి గ్రామాలకు చెందిన పలువురు వెంచర్ల అనుమతులు, ప్రభుత్వ భూముల వినియోగం, గ్రామపంచాయతీ ఎన్నికల డిపాజిట్ రీఫండ్లకు సంబంధించిన వివరాల కోసం దరఖాస్తులు సమర్పించినట్లు తెలిసింది. సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో దరఖాస్తుదారులు సెక్షన్ 19(1) కింద మొదటి అప్పీల్ను ఆశ్రయించగా సెక్షన్ 7(6) ప్రకారం ఉచిత సమాచారాన్ని కోరుతున్నారు. సమాచారం ఇవ్వకుండా జాప్యం చేసిన అధికారులపై సెక్షన్ 20(1) ప్రకారం చర్యలు తీసుకుని, సమాచారాన్ని అందించాలని అప్పీళ్లలో కోరినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై జిల్లా అధికారికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. జిల్లా అధికారి వెంటనే సంబంధిత పౌరులకు సమాచారాన్ని అందించాలని ఆదేశించినప్పటికీ కింది స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

# ఎస్సై సాంబమూర్తి నీ కలిసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**మహాదేవపూర్, నేటిధాత్రి:** నూతన ఎస్సై సాంబమూర్తి ఇటీవల బాధ్యతలు స్వీకరించగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మహాదేవపూర్ ఎస్సై సాంబమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సాంబమూర్తి ఎస్సై తో ఉద్యమ కార్య చరణ ఎమ్మార్పీఎస్ ఈ మండలంలో చేస్తున్నటువంటి సామాజిక ఉద్యమాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట సదానందం . సీనియర్ నాయకులు అయిల్లా సమ్మయ్య. ఆత్కూరి సారయ్య. చింతకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు

# 2002 ఓటర్ జాబితా వివరాల సేకరణకు ప్రత్యేక సమగ్ర సవరణ శిక్షణ



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలోని ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమలు నిర్వహించాలని శనివారం ఒక ప్రకటనలో ఝరాసంగం మండల జమాతే హింద్ అధ్యక్షులు ఆలంగిరి జామియా మసీదు సదర్ సయ్యద్ మజీద్ తెలిపారు. ఈ కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు,బూత్ స్థాయి అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసి నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. 2002 ఓటరు జాబితాలో పేర్లు ఉన్న తల్లిదండ్రులు,తాతలు, అమ్మమ్మలు,నానమ్మల ఓటరు గుర్తింపు కార్డు సంఖ్యలను సేకరించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే 2002 నాటి ఓటరు జాబితాను ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ వెబ్‌సైట్‌లోని "ఎలక్టోరల్ రోల్ ఆఫ్ ఎస్ఐఆర్--2002" విభాగం ద్వారా సంబంధిత పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేసుకుని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని వివరించారు.

# అభివృద్ధి దిశగా అడుగులు.. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన.

**సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య...**



**కోదాడ, నేటిధాత్రి:** గ్రామ అభివృద్ధికై స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో శనివారం గణపవరం గ్రామానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) 10, లక్షల నిధులతో ఆంజనేయస్వామి పక్క వీధిలో సిసి రోడ్ పనులకు సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్ట వెంకటవమ్మ రాంరెడ్డి, సింగారెడ్డి, మాజీ ఎంపిటిసి.హిమబిందు సుమన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు మదూరి కృష్ణారావు, బండి చిన కోటయ్య, పెదమర్తి సురి నారాయణ, దేవాలయ చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి, కాసాని శ్రీను, ఆదిరెడ్డి, ఏ.లక్ష్మయ్య, నాగస్వరూప్ వీరయ్య ,ఏ. చెన్నారెడ్డి,నాగరాజు, రవి, గాంధీ, సతీష్, జైపాల్, పుల్లయ్య, మదర్, సిద్దు, అజయ్ నాయకులు పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని దోపిడీ గురి చేశారు



**శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు....**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** సింగరేణిని సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజాన్ని అబద్ధంగా,అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనన్నారు. భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి తరలించారని ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు. అలాగే సింగరేణి పరిధిలోని ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులను సిద్దిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు తరలించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ప్రశ్నించారు. గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాలపల్లి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం నిధులను మళ్లించారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సింగరేణిని బలహీనపరిచిన వారే ఇప్పుడు దాని గురించి నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు అని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పును ఇంకా అర్థం చేసుకోని బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్రాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని అన్నారు. అయినప్పటికీ తమ తప్పులను అంగీకరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,టౌన్ అధ్యక్షుడు దేవన్,కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు

# కేజీబీవీలో ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు దరఖాస్తులఆహ్వానం

**స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరి**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాలలో 2026 27 సంవత్సరానికి గాను అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం 6వ తరగతిలో 40 సీట్ సీట్లు ఇంగ్లీష్ మీడియా 7వ తరగతిలో 10 సీట్లు ఇంగ్లీష్ మీడియా అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో సిఈసి 40 సీట్లు ఎంపీహెచ్ డబ్ల్యు 40 సీట్లు ఇంగ్లీష్ మీడియంలో ఖాళీగా ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని ప్రిన్సిపాల్ ఈశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు ఇతర వివరాలకు 9949342412.8790614408.7675823852 సాంప్రదించగలరు అని వారు తెలిపారు

neti_dhatri | Netidhatri TV | netidhatri | Netidhatri News
14-06-2026
నేటిధాత్రి





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# తృణమూల్ విలీనం కాంగ్రెస్‌కు ఆత్మహత్య సదృశం

- సంక్షోభం నుంచి గట్టెక్కడానికే మమత వ్యూహం
- గతంలో మమత వైఖరిని మరువని కాంగ్రెస్ అధినాయకత్వం

- తృణమూల్ కలిస్తే కాంగ్రెస్ ప్రతిష్ట మరింత దెబ్బతినడం ఖాయం
- అవసరం తప్ప నిబద్ధత లేని మమతా బెనర్జీ
- ఇప్పటికే పూర్తి అప్రదిష్టపాలైన తృణమూల్ కాంగ్రెస్
- ఎన్నికలు ముగిసిన నెలరోజుల్లోనే చీలికలు పేలికలు
- వరుస ఓటములతో కునారిల్లుతున్న కాంగ్రెస్
- విలీనం చేసుకుంటే తృణమూల్ పెద్ద గుదిబండే
- కాంగ్రెస్‌పై ఎదురుదాడికి బీజేపీకి మరింత సులువు
- కాంగ్రెస్ ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి

డెస్క్, నేటిధాత్రి:
ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం 'ఇందిరా భవన్'లో ఏఐసీసీ (ఏఐసీసీ) జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ అత్యవసర సమావేశం గురువారం ప్రారంభమైం ది. దేశంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ కీలక భేటీని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల ఇన్‌ఛార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులు హాజరయ్యారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా ఈ భేటీకి వెళ్లారు. టీఎంసీ రాజకీయ సంక్షోభం, రాజ్యసభ నామినేషన్ వివాదం, ఆపరేషన్ లోటస్ భయాలపై సీరియస్‌గా చర్చలు జరుగుతున్నాయి. వీటిల్లో కాంగ్రెస్‌లో విలీనానికి తఅణమూల్ కాంగ్రెస్ చేస్తున్న యత్నాలను కాంగ్రెస్ ఆమోదిస్తుందా? లేదా? అన్నది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా వుంది. విలీనం వల్ల కలిగే లాభనష్టాలపై ఇప్పటినుంచే విశ్లేషణల్లో విపరీతంగా చర్చ నడుస్తోంది. అనుకూలాంశాల విషయానికి వస్తే టీఎంసీ విలీనం జరిగితే, లోక్‌సభ మరియు రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఇది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గట్టిగా ఢీకొట్టడానికి హస్తం పార్టీకి మరింత బలాన్ని ఇస్తుంది. విపక్ష కూటమి (ఇండీ కూటమి)లో కాంగ్రెస్ పాత్ర తిరుగులేని విధంగా మారుతుంది. మమతా బెనర్జీ వంటి సీనియర్ నేత మద్దతు అధికారికంగా లభించడం కలిసివ చ్చే అంశం. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ చాలా కాలంగా బలహీన పడింది. టీఎంసీ క్యాడర్ కాంగ్రెస్‌లోకి వస్తే, అక్కడ బిజెపిని అడ్డుకోవడానికి కాంగ్రెస్‌కు క్షేత్రస్థాయి బలం దొరుకుతుంది. ఇక ప్రతికూలాం శాలేవంటే...ఇప్పటికే టీఎంసీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు మమతా బెనర్జీపై తిరుగుబాటు చేసి ఎన్‌డీఏ (ఎన్‌డీఏ)కు మద్దతు ఇస్తున్నారు. ఈ స్థితిలో టీఎంసీని విలీనం చేసుకుంటే, ఆ తిరుగుబాటుదారుల వల్ల చట్టపరమైన, సాంకేతిక సమస్యలు ఎదురవు తాయి. బెంగాల్‌లోని స్థానిక కాంగ్రెస్ నాయకులు (ముఖ్యంగా అధిర్ రంజన్ చౌదరి వంటి వా రు) మొదటి నుండి మమతా బెనర్జీని, ఆమె పార్టీ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారు. ఈ విలీనం స్థానిక కాంగ్రెస్ నేతలకు నచ్చకపోవచ్చు. మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీలను పార్టీలోకితీసుకుంటే వారికి కాంగ్రెస్ జాతీయ స్థాయిలో ఎలాంటి పదవులు ఇవ్వాలనేది పెద్ద తలనొప్పిగా మారుతుంది. ఈ నేపథ్యంలో హస్తినలో జరిగిన అత్యవసర భేటీలో కాంగ్రెస్ అధిష్ఠానం ఈ విలీనం వల్ల జరిగే లాభనష్టాలపై సుదీర్ఘంగా చర్చిస్తోంది. అయితే, పూర్తి స్థాయిలో విలీనం చేసు కోవాలా? లేక కేవలం పార్లమెంటరీ ఐక్యతను మాత్రమే కొనసాగించాలా? అనే దానిపై కాంగ్రెస్ ఇంకా అధికారిక తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సివుంది.

## కాంగ్రెస్ పరంగా సున్నితమైన అంశం

నిజం చెప్పాలంటే రాజకీయ వ్యూహాల పరంగా మరియు రాబోయే ఎన్నికల సమీకరణాల దృష్ట్యా టీఎంసీ (టీఎంసీ)తో జతకట్టడం లేదా విలీన ప్రతిపాదనను అంగీకరించడం కాంగ్రెస్ పార్టీకి అత్యంత సున్నితమైన మరియు రిస్క్‌తో కూడిన నిర్ణయం. పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీ ఉదంతం, బగ్గు కుంభకోణం, ఉపాధ్యాయ నియామకాల అవినీతి వంటి అంశాలపై టీఎంసీ తీ వ్ర ఆరోపణలు ఎదుర్కొంది. అలాగే ఎన్నికల అనంతర హింస, బంగ్లాదేశ్ చొరబాట్లకు మద్దతు ఇస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పుడు టీఎంసీతో చేతులు కలపడం వల్ల, బీజేపీ ఈ అంశాలన్నింటినీ అస్త్రాలుగా మలచుకుని దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో రాజకీయ దాడి చేసే అవకాశం ఉంది. బెంగాల్‌లో హిందువులపై దాడులు జరిగాయనే ఆరోపణలు, మైనారిటీ బుజ్జగింపు రాజకీయాల అంశాన్ని బీజేపీ హిందీ హఅదయభూమి (ఉత్తర భారతదేశం)లో ప్రధానంగా ప్రచారంలోకి తెస్తుంది. ఇది ఉత్తరాది రాష్ట్రాలలో కాంగ్రెస్ తన సొంత హిందూ ఓటు బ్యాంకును కోల్పోవడానికి కారణం కావచ్చు. పశ్చిమ బెంగాల్‌లోని క్షేత్రస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు ఇన్నాళ్లూ టీఎంసీ దాష్టీకాలకు, హింసకు వ్యతిరేకంగా పోరాడారు. ఇప్పుడు అదే పార్టీతో విలీనం అంటే స్థానిక కాంగ్రెస్ క్యాడర్ పూర్తిగా నైరాశ్యంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉంది.

## కాంగ్రెస్ ఆలోచన

అవినీతి, హింస ఆరోపణలు ఉన్నప్పటికీ, పార్లమెంట్‌లో ప్రతిపక్ష సీట్ల సంఖ్యను పెంచుకోవడానికి టీఎంసీ ఎంపీలు మరియు ఎమ్మెల్యేల మద్దతు కాంగ్రెస్‌కు అవసరం. బెంగాల్‌లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోవడం కాంగ్రెస్‌కు సాధ్యం కాదు. టీఎంసీ బలాన్ని తమతో కలుపుకోవడం ద్వా రా అక్కడ బీజేపీ విజయయాత్రకు బ్రేక్ వేయవచ్చని కాంగ్రెస్ అధిష్ఠానంలోని ఒక వర్గం భావిస్తోంది. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేంద్ర దర్యాప్తు సంస్థలను (ఈడీ, సీబీఐ) వాడుకుని టీఎంసీ నేతలపై అవినీతి ముద్ర వేశారని కాంగ్రెస్ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయవచ్చు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే సూత్రం ప్రకారం కాంగ్రెస్ అడు గులు వేస్తున్నప్పటికీ, టీఎంసీతో స్నేహం 'రెండు వైపులా పదునున్న కత్తి' లాంటిదే. దీనివల్ల పార్లమెంట్‌లో తాత్కాలికంగా బలం పెరిగినా, దీర్ఘకాలంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నైతిక విలువలకు, విశ్వసనీయతకు ఇది పెద్ద పరీక్షగా మారుతుంది.



## మమత పెడుతున్న షరతులు

పార్టీలో తీవ్ర సంక్షోభం ఉన్నప్పటికీ, మమతా బెనర్జీ కాంగ్రెస్ ముందు కొన్ని గట్టి షరతులు ఉంచినట్లు రాజకీయ వర్గాల సమాచారం. లోక్‌సభలో విపక్ష నేత పదవిని తనకు లేదా తన పార్టీ ప్రతినిధికి కేటాయించాలని మమత డిమాండ్ చేస్తున్నారు. విలీనం జరిగినప్పటికీ, పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తానే సుప్రీమ్‌గా ఉండాలని, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యత కూడా తనకే అప్పగించాలని కోరుతున్నారు. భవిష్యత్తు నాయకత్వంలో తన వారసుడు అభిషేక్ బెనర్జీకి ఏఐసీసీ (ఏఐసీసీ) లో జాతీయ స్థాయి ప్రాధాన్యత కలిగిన పదవి ఇవ్వాలని షరతు పెట్టారు.

## కాంగ్రెస్ అంతర్గత వ్యూహం

ఈ నిబంధనలపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. పూర్తి విలీనం కంటే ఒక మధ్యేమార్గం కోసం వారు అన్వేషిస్తున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత పదవిని మమతా బెనర్జీకి ఇవ్వడానికి కాంగ్రెస్ సిద్ధంగా లేదు. పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన సీనియర్ల ను కాదని ఈ పదవిని ఇస్తే అంతర్గత ముఠా తగాదాలు పెరుగుతాయని రాహుల్ గాంధీ భావి స్తున్నారు. ప్రస్తుతానికి టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవడం కంటే, 'ఇండియా కూటమి' లో భాగస్వామిగా ఉంటూనే పార్లమెంట్‌లో ఉమ్మడిగా పోరాడేలా ఒప్పందం చేసుకోవడం మంచిదనే యోచనలో సోనియా గాంధీ ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల టీఎంసీపై ఉన్న అవినీతి, హింసమరకలు నేరుగా కాంగ్రెస్‌కు అంటుకోకుండా జాగ్రత్త పడవచ్చు.

## గతంలో మమత వైఖరిని మరువని కాంగ్రెస్

గతంలో కాంగ్రెస్ నాయకత్వంపై మమతా బెనర్జీ ప్రదర్శించిన కఠినమైన మరియు మొండి వైఖరిని సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రస్తుతం కచ్చితంగా పరిగణనలోకి తీసుకుంటున్నారు. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ అధిష్ఠానం ఈ విలీన ప్రతిపాదనపై అంత సులభంగా ముందడుగు వేయకపోవడానికి ఆమె గత చరిత్రే ప్రధాన కారణం. గతంలో మమతా బెనర్జీ పలుమార్లు రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహాలను, నాయకత్వ పటిమను బహిరంగంగానేతక్కువ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ 'ఐసీ యూ' లో ఉందంటూ ఆమె గతంలో వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీని పూర్తిగా తుడిచిపెట్టేలా ఆమె వ్యూహాలు రచించారు. గోవా, త్రిపుర, మేఘాలయ వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ సీనియర్ నేతలను దక్కించుకుని, అక్కడ కాంగ్రెస్‌ను బలహీనపరచడానికి టీఎంసీ ప్రయత్నిం చింది. గత ఎన్నికల సమయంలో 'ఇండియా కూటమి' లో భాగస్వామిగా ఉన్నప్పటికీ, బెంగాల్‌లో కాంగ్రెస్‌కు కనీస సీట్లు ఇవ్వడానికి కూడా మమత నిరాకరించారు. ఏకపక్షంగా తమ అభ్యర్థులను ప్రకటించి కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టారు. బెంగాల్‌లో కాంగ్రెస్, లెఫ్ట్ (సీపీఎం) పార్టీలతో కలిసి పోటీ చేయడాన్ని నిరసిస్తూ ఆమెపలుమార్లు జాతీయ స్థాయి విపక్షాల సమావేశాలకు హాజరుకాకుండా ముఖం చాటేశారు. ఒక సారి సంక్షోభం నుండి బయటపడిన తర్వాత, మమతా బెనర్జీ మళ్లీ కాంగ్రెస్ నాయకత్వాన్ని ఎదిరించే అవకాశం ఉందని రాహుల్ గాంధీ వర్గం గట్టిగా నమ్ముతోంది. ఆమెకు లోక్‌సభ ప్రతిపక్ష నేత వంటి కీలక పదవి ఇస్తే, ఆమె కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలను కూడా శాసించే ప్రమా దం ఉందని భయపడుతున్నారు. ఇప్పుడు కేవలం సొంత పార్టీ మునిగిపోతుందనే (60 మంది ఎమ్మెల్యేలు, 20 మంది ఎంపీల తిరుగుబాటు వల్ల) భయంతోనే మమత కాంగ్రెస్ శరణు కోరారని, ఇది స్వార్థ రాజకీయమే తప్ప కాంగ్రెస్‌పై ప్రేమతో కాదని అధిష్ఠానానికి స్పష్టమైన అవగాహన ఉంది. అందుకే, గత చేదు అనుభవాలను దఅష్టిలో ఉంచుకునే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు మమత పెడుతున్న షరతులకు లంగకుండా, ఆమెను కేవలం పరిమిత పరిధిలోనే ఉం చాలని భావిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ కోర్ కమిటీ తుది నిర్ణయం త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.




## కాంగ్రెస్ సీనియర్ల హెచ్చరికలు

కాంగ్రెస్ పార్టీలోని పాత తరం నేతలు, సీనియర్లు ఈ విలీన ప్రతిపాదనపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు చాలా హెచ్చరికలతో కూడిన సలహాలు ఇస్తున్నారు. మమతా బెనర్జీని పార్టీలోకి తీసుకుంటే ఆమె శైలి వల్ల కాంగ్రెస్ అంతర్గత క్రమశిక్షణ దెబ్బతింటుందని సీనియర్లు భ యపడుతు న్నారు. ఆమె ఎప్పుడూ ఒంటెద్దు పోకడలతో నిర్ణయాలు తీసుకుంటారని, అది పార్టీ జాతీయ నాయకత్వానికి తలనొప్పిగా మారుతుందని హెచ్చరిస్తు న్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత పదవిని మమతకు లేదా ఆమె వర్గానికి ఇస్తే, ఇన్నాళ్లూ పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నేతలకుఅన్యాయం జరుగుతుందని, ఇది పార్టీలో కొత్త అసంతఅప్తికి దారితీస్తుందని స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ విలీనం చేసుకోవాల్సి వస్తే, ఎలాంటి ముందస్తు షరతులు లేకుండా, కాంగ్రెస్ హైకమాండ్ చెప్పినట్లు వినడానికి సిద్ధపడితేనే చేర్చుకోవా లని, లేదంటే కేవలం వెలుపల నుండి మద్దతు తీసుకోవడమే శ్రేయస్కరమని సలహా ఇస్తున్నారు.


## బెంగాల్ కాంగ్రెస్‌లో వ్యతిరేకత

పశ్చిమ బెంగాల్‌కు చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకత్వం మమతా బెనర్జీతో లేదా టీఎంసీతో చేతులు కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బెంగాల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తలు టీఎంసీ దాడులకు, హింసకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో పోరాడుతున్నారు. ఇప్పుడు అదే పార్టీతో విలీనం అంటే తాము ఇన్నాళ్లూ చేసిన పోరాటానికి అర్థం లేకుండా పోతుందని స్థానిక నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బెంగాల్ కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌదరి మొదటి నుండి మమతా బెనర్జీ అవినీతి, ఏకపక్ష నిర్ణయాలపై పోరాడుతున్నారు. ఆయనవర్గం ఈ విలీన ప్రతిపాదనను పూర్తిగా వ్యతిరేకిస్తోంది. దీనివల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ తన సొంత అస్తిత్వాన్ని కోల్పోయి, టీఎంసీకి లంగిపోయినట్లు అవుతుందని వారు అధిష్ఠానానికి స్పష్టం చే శారు.



## బీజేపీ ఎదురుదాడి

ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం, బగ్గు దందా, శారదా చిట్‌ఫండ్ వంటి భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీని కాంగ్రెస్‌లో చేర్చుకోవడం అంటే, కాంగ్రెస్ పార్టీ అధికారికంగా అవినీతికి కొమ్ముకాస్తున్న ట్లేనని బీజేపీ విమర్శిస్తోంది. బంగ్లాదేశ్ చొరబాట్లను ప్రోత్సహి స్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు



చేస్తున్న మమతా బెనర్జీతో కాంగ్రెస్ జతకట్టడం దేశ భద్రతకే ప్రమాదకరమని, కాంగ్రెస్ కేవలం అధికారం కోసమే ఇలాంటి దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతోందని బీజేపీ ఆరోపిస్తోంది. బెంగాల్ ఎన్నికల అనంతర హింసలో అనేకమంది హిందువులు, ప్రతిపక్ష కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, అలాంటి రక్తం అంటిన చేతులతో కాంగ్రెస్ హస్తం కలపడం ఆ పార్టీ నైతిక పతనానికి నిదర్శనమని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారు.



## సంక్షోభంతోనే కాంగ్రెస్‌వైపు చూపు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత, తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీలో మును పెన్నడూ లేని విధంగా తీవ్ర రాజకీయ సంక్షోభం నెలకొంది. మూడు దశాబ్దాలుగా తిరుగులేని శక్తిగా వెలిగిన మమతా బెనర్జీ సామ్రాజ్యం ప్రస్తుతం నిలువునా చీలిపోయే స్థితికి చేరుకుంది. పార్టీకి చెందిన 80 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 60 మంది ఎమ్మెల్యేలు రెబెల్ లీడర్ రితబ్రతా బెనర్జీ క్యాంప్ వైపు మొగ్గు చూపారు. వీరంతా విడిగా ఒక బ్లాక్‌గా ఏర్పడ్డారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపిక కోసం పంపిన లేఖలో తమ సంతకాలను ఫోర్జరీ చేశారంటూ పలువురు ఎమ్మెల్యేలు నేరుగా అభిషేక్ బెనర్జీపై ఆరోపణలు గుప్పించారు. లోక్‌సభలో ఉన్న 28 మంది టీ ఎంసీ ఎంపీలలో 20 మంది ఎంపీలు (చీఫ్ విప్ కాకోలి ఘోష్ దస్తీదార్ నేతఅత్వంలో) తాము మమతా బెనర్జీని వీడి, కేంద్రంలోని బీజేపీ నేతఅత్వంలోని ఎన్‌డీఏ (ఎన్‌డీఏ) కూటమికి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. వీరంతా తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తిం చాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ మరియు రాజ్యసభ ఎంపీ సుస్మితా దేవ్ తమ పదవులకు రాజీనామాలు సమర్పించారు. తిరుగుబాటు తీవ్రమవ్వడంతో ఢిల్లీలోని టీఎంసీ కార్యాలయాన్ని కూడా ఖాళీ చేయాల్సి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతుండటంతో ఇప్పటివరకు 101 మందికి పైగా టీఎంసీ కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రతి నిధులు రాజీనామాలు చేశారు.

ఇప్పటివరకు రాహుల్‌గాంధీ లేదా కాంగ్రెస్‌ను ఎంతమాత్రం ఖాతరు చేయని మమతా బెనర్జీ ఇప్పుడు తన పుట్టి మునిగిపోతున్న దశలో, ఆసరాకోసం కాంగ్రెస్సే దిక్కయింది. పార్టీ అస్తిత్వమే ప్రమాదంలో పడటంతో హస్తినలో మకాం వేసిన మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీలు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఈ సంక్షో భం నుండి పార్టీని కాపాడుకోవడానికి టీఎంసీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసే దిశగా తీవ్రంగాచర్చలు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఒకవైపు తాను మునిగిపోతు న్నా, ఆసరాకోసం వచ్చి కాంగ్రెస్ నాయకత్వానికి షరతులు విధించిన తెంపరితనం ఒక్క మమత కే దక్కింది.





# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....





మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**







## "నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఆరోగ్య ధాత్రి

## ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.
ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.
ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

## వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.
కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.
ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

## అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



## వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

## తినరో భాగ్యము.. తర్బూజ!


ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.
అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

### వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

### పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు



కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

### అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**
**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**
**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**
**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**
**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**
**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**
**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

## ఫోలేట్.. తీసుకుంటున్నారా?



ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్) మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

## ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

## సమస్య వస్తే అర్ధరాత్రైనా స్పందన..

# నల్లబెల్లి సర్పంచ్ సేవలకు ప్రజల ప్రశంసలు

ప్రజల కష్టాల్లో ముందుండే ప్రజాప్రతినిధి సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



- ఈదురుగాలులతో నల్లబెల్లిలో తీవ్ర నష్టం
- రాత్రి 11 గంటలైనా ప్రజాసేవలోనే సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్
- గ్రామ సిబ్బంది, యువకులు, విద్యుత్ శాఖతో కలిసి సమస్యల పరిష్కారం




వర్దన్నపేట, నేటిధాత్రి :
మండలంలోని నల్లబెల్లి గ్రామంలోలి గురువారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కొన్ని ఇళ్లపై రేకులు ఎగిరిపడగా గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.
ఈ విషయం తెలుసుకున్న వెంటనే లినల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్లి స్పందించి గ్రామ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ యువకులతో కలిసి రాత్రి వేళలోనే ఘటన స్థలాలకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.
వర్షం కారణంగా కరెంట్ పోల్స్ దెబ్బతినడం, విద్యుత్ లైన్లపై చెట్లు విరిగిపడడం వల్ల ఏర్పడిన సమస్యలను గుర్తించి వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి 11:30 గంటల వరకు నిరంతరంగా వర్షంలోనే పనిచేస్తూ విరిగిపడిన చెట్లను తొలగించి విద్యుత్ లైన్ల మరమ్మతు పనులను పర్యవేక్షించారు.
గ్రామంలోని యువకులు, విద్యుత్ శాఖ హెల్పర్లు, గ్రామ సిబ్బంది సహకారంతో ప్రమాదకర పరిస్థితులను అధిగమించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారం వల్లే సమస్యలను వేగంగా పరిష్కరించగలిగామని తెలిపారు. గ్రామ అభివృద్ధి, గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, లి"సమస్య వచ్చిన వెంటనే స్పందించి అర్ధరాత్రి వరకు గ్రామంలో తిరుగుతూ ప్రజలకు అండగా నిలిచిన సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ సేవలు అభినందనీయం" అని




పేర్కొన్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న లివిద్యుత్ హెల్పర్ రాచమల్ల కృష్ణంరాజు, శ్రీపాది శ్రీనివాస్, పసుల మహేందర్, దొమ్మటి మహేందర్ గౌడ్, అలాగే గ్రామ సిబ్బంది లికారోబార్ సుధాకర్, సత్యం, ప్రభాకర్, బాబులిలకు సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "పదవి కోసం కాదు... ప్రజల కోసం" అనే నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తూ, గ్రామ ప్రజలకు అండగా నిలిచిన నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ సేవలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి

# అడ్డుకట్ట ఎప్పుడు.?



తెలంగాణలో విద్య వ్యాపారమా.!? హక్కా.?




- తెలంగాణలో విద్యా హక్కు చట్టం అమలేది.?
- విద్య హక్కు కాగితాలకే పరిమితమా.?
- 25 శాతం కోటా అమలు చేయండి. ప్రభుత్వానికి విద్యార్థి, ప్రజాసంఘాల డిమాండ్.
- పేద పిల్లల విద్యపై నిర్లక్ష్యం తగదు.!
- ఆర్‌టీఈ అమలైతేనే విద్యలో సమానత్వం.!
- ప్రభుత్వ బాధ్యతే.! ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య..!!
- విద్యా హక్కు చట్టం: పేద పిల్లల ఆశలకు అండగా నిలవాలి ప్రభుత్వం.
- హక్కు ఉన్నా.! అవకాశం లేదా.?

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల భారం రోజురోజుకూ పెరుగుతూ మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని మోపుతోంది. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తమ చెమటోడ్చి సంపాదించిన ప్రతి రూపాయిని విద్య కోసం ఖర్చు చేస్తుండగా, అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు అధిక ఫీజుల పేరుతో వారిని ఆర్థికంగా దోచుకుంటున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయని చెప్పవచ్చును.
విద్య ఒకప్పుడు జ్ఞానాన్ని అందించే పవిత్ర యజ్ఞం. నేడు అదే విద్య అనేక చోట్ల వ్యాపార వస్తువుగా మారిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల భారం రోజు రోజుకూ పెరుగుతుండగా, తల్లిదండ్రుల ఆందోళన కూడా అదే స్థాయిలో పెరుగుతోందని, పిల్లల భవిష్యత్తు కోసం పేదవాడు పొలం అమ్ముకుంటున్నాడు, రైతు అప్పు చేస్తున్నాడు, ఉద్యోగి నెల జీతాన్ని పూర్తిగా ఫీజులకే కేటాయిస్తున్నాడు, కూలీ తన చెమట చుక్కలను రూపాయలుగా మార్చుకుని పాఠశాల గడప వద్ద సమర్పిస్తున్నాడు. అయినా ఫీజుల భారం మాత్రం తగ్గడం లేదనేది జగమెరిగిన సత్యం. ఒకవైపు నిత్యావసర ధరలు పెరుగుతున్నాయి, మరోవైపు విద్యా ఖర్చులు ఆకాశాన్ని తాకుతున్నాయి, ఈ రెండు భారాల మధ్య మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతుడడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, బిల్డింగ్ ఫండ్, స్మార్ట్ క్లాస్ ఫీజు, కంప్యూటర్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, ఎగ్జామ్ ఫీజు, యూనిఫాం, పుస్తకాలు, షూస్, పేర్లు మారుతున్నాయి కానీ తల్లిదండ్రుల జేబులు ఖాళీ అవుతూనే ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్న మాట. చదువు చెప్పడమే లక్ష్యంగా స్థాపించబడిన కొన్ని విద్యాసంస్థలు ఇప్పుడు లాభాల కోసం పోటీ పడుతున్న కార్పొరేట్ సంస్థల మాదిరిగా మారిపోయాయనే విమర్శలు అనేక ప్రాంతాల్లో వినిపిస్తున్నాయి. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులకున్న ప్రేమ, ఆందోళన, ఆశలను కొందరు వ్యాపార అవకాశాలుగా మలుచుకుంటున్నారని సామాజిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయని చెప్పవచ్చును. "ఫీజులు కట్టలేకపోతే టి.సి. తీసుకెళ్లండి" అనే మాటలు వినాల్సి వస్తోందని కొంతమంది తల్లిదండ్రులు వాపోతున్నారు.

తెలంగాణలో రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలు చేయాలి. పేద పిల్లల విద్యాభివృద్ధి'ని ప్రోత్సాహిచడంలో ప్రభుత్వం విఫలమవుతోందా.!?

------------------------------------------------

### ఈ చట్టం ప్రకారం:-

-ప్రతి చిన్నారికి సమీపంలోని పాఠశాలలో ఉచిత విద్య కల్పించాలి.
-ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశ స్థాయిలో 25 శాతం సీట్లు పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించాలి.
-ప్రవేశాల కోసం పరీక్షలు నిర్వహించకూడదు.
-కాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు.
-పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి.
-అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలి.
-విద్యార్థులపై శారీరక, మానసిక వేధింపులు నిషేధం.

విద్య అనేది ప్రతి చిన్నారి జన్మహక్కు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 2009లో విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ) తీసుకువచ్చిందని, 2010 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చిన ఈ చట్టం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు ఉచిత, నిర్బంధ విద్యను హామీ ఇస్తోందని, అయితే తెలంగాణ రాష్ట్రంలో ఈ చట్టం అమలు విషయంలో ఇంకా అనేక లోపాలు కొనసాగుతున్నాయని విద్యావేత్తలు, బాలల హక్కుల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, ప్రవేశ స్థాయిలో 25 శాతం సీట్లను ఆర్థికంగా బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాల పిల్లలకు కేటాయించాలి. కానీ ఈ నిబంధన అమలులో రాష్ట్రవ్యాప్తంగా స్పష్టమైన పర్యవేక్షణ, పారదర్శక వ్యవస్థ కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్హులైన అనేక మంది విద్యార్థులు ఇప్పటికీ ఈ అవకాశాన్ని పొందలేకపోతున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధనా సిబ్బంది లేకపోవడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. కొన్ని పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు వంటి కనీస మౌలిక సదుపాయాల కొరత కూడా కొనసాగుతోంది.
విద్యా హక్కు చట్టం ఉద్దేశం కేవలం పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచడం మాత్రమే కాదు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం, సామాజిక అసమానతలను తగ్గించడం, పేద పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం కూడా ఈ చట్టం ప్రధాన లక్ష్యం. అయితే అమలులో ఉన్న లోపాల వల్ల ఈ లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు.
బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, పేదరికం కారణంగా పాఠశాలలకు దూరమవుతున్న పిల్లలను తిరిగి విద్యా వ్యవస్థలోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు అవసరం. డ్రాప్‌అవుట్ విద్యార్థులను గుర్తించి వారికి తిరిగి విద్య అందించే కార్యక్రమాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలి. ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం రిజర్వేషన్‌ను తప్పనిసరిగా అమలు చేయడం, ఆన్‌లైన్ దరఖాస్తు మరియు ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం, ఉపాధ్యాయ ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ప్రతి జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని వారు కోరుతున్నారు.
రాష్ట్ర ప్రభుత్వం విద్యను సంక్షేమ కార్యక్రమంగా కాకుండా రాజ్యాంగబద్ధమైన హక్కుగా గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. విద్యా హక్కు చట్టం అమలు బలహీనపడితే అత్యధికంగా నష్టపోయేది పేద, అణగారిన వర్గాల పిల్లలే. అందువల్ల విద్యా హక్కు చట్టాన్ని తెలంగాణలో పకడ్బందీగా అమలు చేయడం కాలానుగుణ అవసరం. కావున ప్రతి చిన్నారిని పాఠశాలకు చేర్చాలి, ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా చూడాలి, విద్యా హక్కు చట్టం అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదే సమాజం, విద్యావేత్తలు, ప్రజాసంఘాల ప్రధాన డిమాండ్ అని చెప్పవచ్చును.
విద్యా హక్కు చట్టం (ఆర్ టీ ఈ) ప్రకారం ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే చర్యలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు, విశ్లేషకులు, మేధావులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం.

స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు తల్లిదండ్రులను చైతన్యపరచాలి. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతులను మెరుగుపరచి, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అయితేనే ప్రైవేట్ విద్యాసంస్థలపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని చెప్పవచ్చును.

### ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసి, అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో బయట నోటీస్ బోర్డు పై ఫీజుల వివరాలను వెల్లడించాలని, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. విద్యను వ్యాపార వస్తువుగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్య అమ్మకానికి కాదు, ప్రతి చిన్నారి హక్కు. తల్లిదండ్రుల కష్టార్జిత సంపాదనను కాపాడుతూ, విద్యా వ్యవస్థలో సమానత్వాన్ని తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత కావాలని విశ్లేషకులు అంటున్నారు.




అచ్చునూరి కిషన్ ముదిరాజ్.
అనాలిస్ట్ (విశ్లేషకుడు).
ములుగు జిల్లా.
ఫోన్ నెంబర్: 9000986761.

## గ్రామంలో నీటి ట్యాంకులను పునరుద్ధరించి

# ప్రజలకు అందుబాటులోకి తేవాలి

*గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి*



వర్దన్నపేట, నేటిధాత్రి :
మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గత ఎండాకాలాల్లో నెలకొన్న నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని, అప్పటి సర్పంచ్ కందగట్ల రజిత--సంజీవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో పది నీటి ట్యాంకులను నిర్మించడం జరిగిందని వారు గుర్తు చేశారు. గ్రామ ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండటంతో పాటు ఎండాకాలంలో అవసరాలకు ఉపయోగపడేలా ఈ ట్యాంకులను ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాలక్రమేణా కొన్ని ట్యాంకుల వద్ద మోటార్లు కాలిపోవడం, పైపులైన్లు దెబ్బతినడం వంటి కారణాలతో అవి వినియోగానికి దూరమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ ప్రజా ఆస్తులను నిర్లక్ష్యం చేయకుండా, మరమ్మతులు చేపట్టి మళ్లీ ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.
గ్రామంలో ఎండాకాలం ప్రారంభమయ్యే ముందు నుంచే తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ట్యాంకుల మరమ్మతులు, మోటార్ల మార్పిడి, పైపులైన్‌ల పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజల అవసరాల కోసం నిర్మించిన



ఈ ట్యాంకులు మళ్లీ వినియోగంలోకి వస్తే గ్రామస్థులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అన్నారు.
ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించిన నీటి ట్యాంకులను పునరుద్ధరించడం గ్రామ పాలకవర్గం బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఎండాకాలంలో నీటి కోసం ఇబ్బందులు పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.


# ఎల్‌నినో కార్యాచరణ ఏది?

- వర్షాభావం, నీటి కొరత, వ్యవసాయ సంక్షోభంపై హెచ్చరికలు
- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కార్యాచరణ ప్రకటించాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
భారతదేశంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా పడే అవకాశాలున్నాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. నైరుతి రుతుపవనాల కాలంలోనే ఎల్‌నినో బలపడనున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా వర్షపాతం తగ్గి కరువు పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.
జపాన్ వాతావరణ సంస్థతో పాటు భారత వాతావరణ శాఖ కూడా ఎల్‌నినో ప్రారంభమైనట్లు ప్రకటించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాల ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల భూమిపై వేడి, పొడి వాతావరణం ఏర్పడి సాధారణ వర్షపాతం దెబ్బతింటుందని నిపుణులు పేర్కొంటున్నారు.

### వ్యవసాయంపై తీవ్ర ప్రభావం

వర్షాలు తగ్గిపోవడం వల్ల సాగునీటి కొరత ఏర్పడి వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా అధిక నీటి అవసరం ఉన్న వరి వంటి పంటలకు ఇబ్బందులు



ఎదురుకానున్నాయి. రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

### తాగునీటి సంక్షోభం ముంచుకొచ్చే ప్రమాదం

వర్షాభావంతో చెరువులు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగ్గి తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత మరింత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి


ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వ్యవసాయ సంక్షోభ నివారణ, తాగునీటి భద్రత, చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరుతున్నారు.

### పర్యావరణ విధ్వంసమే మూల కారణమా?

వాతావరణ మార్పులు, అటవీ వినాశనం, భూమి క్షీణత, చెరువుల ఆక్రమణలు, ప్లాస్టిక్ కాలుష్యం వంటి మానవ చర్యలు ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. భూమి పునరుద్ధరణ, పర్యావరణ పరిరక్షణపై సమాజమంతా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

- తాగునీటి భద్రతకు ప్రత్యేక ప్రణాళిక
- చెరువులు, కుంటల పునరుద్ధరణ
- ఆరుతడి పంటలకు ప్రోత్సాహం
- నీటి వృథా నివారణపై కఠిన చర్యలు
- రైతులకు ముందస్తు హెచ్చరికలు, సలహాలు
- పర్యావరణ పరిరక్షణపై ప్రజా ఉద్యమం
- కేంద్ర-రాష్ట్రాల సమన్వయంతో విపత్తు నిర్వహణ

"ఎల్‌నినో ముప్పును తేలికగా తీసుకుంటే దేశం కరువు, నీటి సంక్షోభం, వ్యవసాయ నష్టాలతో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది".



# పంజాబ్‌లో ముందస్తు ఎన్నికల సంకేతాలు!

- ప్రచారంలోకి దిగండి.. ఆప్ శ్రేణులకు కేజ్రీవాల్ పిలుపు
- 2027కు బదులు 2026 నవంబర్‌లోనే ఎన్నికల ఛాన్స్

హైదరాబాద్, నేటిధాత్రి:
పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు గడువుకు ముందే జరిగే అవకాశముందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన సంకేతాలు ఇచ్చారు. 2027 ఫిబ్రవరిలో జరగాల్సిన ఎన్నికలు 2026 నవంబర్‌లోనే జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ పార్టీ కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికల ప్రచారానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
బటిండాలో జరిగిన భారీ రోడ్‌షోలో పాల్గొన్న కేజ్రీవాల్, ముఖ్యమంత్రి అభ్యర్థిగా భగవంత్ మాన్‌నే కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత నాలుగేళ్లలో ఆప్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని, మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### విపక్షాలపై కేజ్రీవాల్ విమర్శల వర్షం

విపక్షాలను లక్ష్యంగా చేసుకుని కేజ్రీవాల్ ఘాటు



వ్యాఖ్యలు చేశారు. ఒకటి "చిట్టా పార్టీ", మరొకటి "ఫైటింగ్ పార్టీ", ఇంకొకటి "ఈడీ పార్టీ" అంటూ ఎద్దేవా చేశారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ ఆప్ మాత్రమేనని పేర్కొన్నారు.

### మహిళలకు నెలకు రూ.1000

జూలై నుంచి అర్హత కలిగిన మహిళలకు నెలకు రూ.1,000 ఆర్థిక సాయం, ఎస్సీ మహిళలకు రూ.1,500 అందజేస్తామని ప్రకటించారు. ఉచిత విద్యుత్, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత విస్తరిస్తామని తెలిపారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999